# మిసిమి

మాస పత్రిక

డిసెంబరు-2000



వెల రూ. 8/-



జి. టైపోలో (1696 - 1770)

## చిత్రకారుని గురించి

ఇటాలియన్ రొకొకొ శైలి చిత్రీకరణలో అనితర సాధ్యుడు. వెనిస్ నగరంలో 1696లో పుట్టిన ఇతడు, ఒక స్థానిక అనామక చిత్రతకారుని దగ్గర శిక్షణ పొందాడు. ఆ తరవాత అతడు తన ఇరవయ్యోయేట, తన తైల వర్ణ చిత్రాన్ని బహిరంగంగా ప్రదర్శించినప్పటికి గాని ప్రసిద్ధుడు కాలేదు. ఆ తరవాత అతడు కొద్దికాలానికే జలవర్ణ చిత్రాల పై తన దృష్టిని సారించాడు. ఈ జల వర్ణ మాధ్యమంలో అతడు అనేక కుడ్య, లోకప్పు (Ceiling) చిత్రాలను చిత్రించి, ఎంతో సాధించ గలిగాడు.

టైపోలో ఆలంకారిక జల వర్ణ చిత్రాలలో అంతకు ముందు ఎవరూ కనీ వినీ ఎరుగని ఒక "ఛాయ"ను 'వెలుతురు - ఛాయ" ప్రభావాలను కనపరిచాడు. అతడు అనతికాలంలోనే అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించి, తన వృత్తిలో 'పరా' స్థితిని పొందినప్పుడు ఉర్జ్‌బర్గ్ ప్రిన్స్ బిషప్ ప్రాసాదాన్ని అలంకరించడానికి రావించబడ్డాడు. ఇతడి చివరి అత్యంత ప్రభావకమైన చిత్రణం - స్పెయిన్‌లోని మాడ్రిడ్ రాజ ప్రాసాద కుడ్యాలపై, లోకప్పు పై చిత్రించిన చిత్రాలు. అక్కడే అతడు 1770లో మరణించాడు.

ముఖచిత్రం: **'మోజీజ్‌ను కనుగొనడం'**

'ఫారో కొమరిత మోజీజ్ **(Moses)** ను చూడడం' అనే అంశం వెనిస్ కళాకారులకు బహుధా నచ్చిన అంశం. ఈ కళాకారులు దానిని ఆస్థాన జనంతో, సేవకులతో, పరిజనంతో సంపూర్ణం గావించి తరచు చిత్రిస్తుంటారు. టైపోలో ఈ ఆచారన్నే పాటించి వివిధ కాలాలకు చెందిన మోహనాకార దుస్తులను చిత్రించి, వెనిస్ ఆస్థానంలోని ఒక ఘట్టాన్ని ఒక ఆకర్షకమైన ఎడారిలోకి తీసుకువచ్చి నాటుతాడు. అక్కడ మనం వాస్తవంగా ఈజిప్టులో ఉన్నట్లు సూచించేదేమీ లేదు. తరాజులో అటా ఇటా అని వేళ్ళాడుతున్న మోజీజ్ భావిని ఫారో కూతురు నిర్ణయిస్తున్న క్షణాన్ని ఈ చిత్రం ప్రదర్శిస్తుంది. ఆమె ముఖంలో అభివ్యక్తమవుతున్న ఆమె తలబిరుసు తనానికి ఆ ప్రక్కనే ఉన్న స్త్రీలో వ్యక్తమవుతున్న ఆవేదనకు తేడా చూడవచ్చు ఈ చిత్రంలో.

# మిసిమి

**"All that we are is the product of what we have thought" is "We are what we think." - Dammapada.**


సంపుటి 12 డిసెంబరు 2000 సంచిక 12

వ్యవస్థాపక సంపాదకుడు : **డాక్టర్ రవీంద్రనాథ్ ఆలపాటి**


## విషయ సూచిక


కవిత్వము - భావన - డా॥ యు. ఏ. నరసింహమూర్తి

''జీసస్ క్రైస్ట్ నోట తెలుగు మాట'' - సంయుక్త కూనియ్య

ప్రకృతిలోనే మనిషి అందాన్ని దర్శిస్తాడు - కె. కృష్ణమూర్తి

మనసును రంజింప జేసే రంగుల ప్రపంచం - సి. వి. సర్వేశ్వర శర్మ

నవ భారత ఆంధ్ర శిల్పి అనిసెట్టి - విరియాల లక్ష్మీపతి

చరిత్ర - దర్శనం - శివలింగం

మహాభారతం - రామాయణం - డా॥ పెదపాటి నాగేశ్వరరావు



**విడిప్రతి రూ. 8/-** **వార్షిక చందా రూ. 100/-** **విదేశీయులకు $ 20**


ముఖచిత్రం : **''మోజీజ్‌ను కనుగొనడం''**


Printed & Published by BAPANNA ALAPATI at Kala Jyothi Process Ltd., 1-1-60/5, R.T.C. X Roads, Musheerabad, Hyd - 20. Ph. 7645536
E-mail : misimi_m@hotmail.com

సంపాదకుడు : **అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి**

# 'మిసిమి' ప్రత్యేక సంచికకు ఆహ్వానం

ప్రపంచ ప్రఖ్యాత నవ్య ఫ్రాయిడియన్, మనో విశ్లేషకుడు ఎరిక్‌ఫ్రామ్ శతజయంతిని ప్రపంచ మేధోలోకం ఈ సంవత్సరం అంతా జరుపుకొంటున్నది. ఫ్రామ్ మార్చి 23, 1900 సంవత్సరంలో ఫ్రాంక్‌ఫర్ట్‌లో యూదు తలిదండ్రులకు జన్మించాడు. ఆయన 18వ యేట యుద్ధం అంతమైంది. కాని అసలు యుద్ధం ఎందుకు వస్తుంది? మూక మానవుని ఈ అహేతుక ప్రవర్తనను అర్థం చేసుకోవడం ఎలా? ఈ ప్రశ్నలు అతనిని వేధించాయి. సరిగా ఆలోచిస్తే ఇప్పటికి ప్రపంచంలో ఉన్న ఈ అధికారిక ఆదర్శ సిద్ధాంత జాలాలను, ప్రకటనలను ప్రతి ఒక్కడూ శంకించవలసిందే, అనే నిర్ణయానికి నేను వచ్చాను అన్నాడు ఫ్రామ్.

వ్యక్తి జీవితాన్ని శాసించే నియమాలను, సమాజాన్ని శాసించే నియమాలను అంటే ''సామాజిక అస్తిత్వంలో మనుషులను అర్థం చేసుకోవాలని నా కోరిక. ఫ్రాయిడ్ భావనలలో నిలిచేవి ఏవి? మార్చవలసినవి ఏవి? అలాగే మార్క్స్ సిద్ధాంతాలు - ఈ ఇద్దరి చింతనను చివరకు సంశ్లేషించాను.''

కమ్యూనిస్టు ప్రపంచం విస్మరించిన మార్క్స్ మరో పక్షాన్ని ఆయన **"Marx concept of man"**లో వెలికి తెచ్చిన మానవ వాద సోషలిస్టు ఎరిక్‌ఫ్రామ్. ఈ గ్రంథం మార్క్స్ తొలి రచనల మీదికి అమెరికన్ల దృష్టిని మరల్చింది.

ఉత్పాదక ప్రేమ **(Productive love)** అనే భావనను ఉపయోగించి స్వీయ-ప్రేమ **(Self love)**, 'పొరుగు ప్రేమ' **(love of one's neighbour)**, తోటి మానవునిప్రేమ **(love of one fellowman)** లను విశ్లేషించాడు.

ప్రేమించడాన్ని వడ్రంగం, కుండల తయారీ రీతిగా అభ్యసించాలన్నాడు ఫ్రామ్.

''విజ్ఞాన శాస్త్రం అది నిర్వహించే పనుల అంతిమ ఫలితాలను విస్మరించలేదు. ఇతర శాస్త్రాల ఫలితాలతో వాటిని సంశ్లేషించాలి. శాస్త్రీయ పరిశోధనలు నైతికంగా తటస్థంగా ఉండడానికి వీలు లేదు'' అన్నాడు.

''భావ ఐక్యత లేని ఒక సమాజంలో ప్రేమ, వ్యాపార ఆర్థికత - మారుతున్న విలువలు'' అనే అంశంపై చర్చ జరిగింది. అంతర్జాతీయ ఎరిక్‌ఫ్రామ్ సొసైటీ సెప్టెంబరు - 29 నుంచి అక్టోబరు 1 వరకు జర్మనీలో శత జయంతి ఉత్సవాలను జరుపుకుంది.

అంత విస్తృతంగా - ప్రపంచాన్ని అత్యంతంగా ప్రభావితం చేసిన దాదాపు 25 మానవతా వాద సోషలిస్టు గ్రంథాలను రాసి మానవాళిని మేలు కొలిపిన ఫ్రామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని **'మిసిమి' ప్రత్యేక సంచిక** తీసుకురావాలని ప్రయత్నిస్తుంది. ఫ్రామ్‌ను ఔపోశన పట్టిన రచయితలు తమతమ వ్యాసాలను జనవరి చివరి కల్లా పంపవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. (సంపాదకుడు)

# కవిత్వము - భావన

- డా. యు.ఏ. నరసింహమూర్తి

''భావనా నామ భవితుః భవనానుకూలః వ్యాపారః'' అని ఆపదేవుడు తన మీమాంసా న్యాయ ప్రకాశికలో వివరించేడు. భావన ఒక వ్యాపారము. భావన అంటే జరుగవలసిన దాని యొక్క జరుగుట కనుకూలమైన వ్యాపార విశేషమని పై వాక్యం చెప్తోంది. అంటే ఊహను ఉద్దిష్ట మార్గంలో స్థిరపరచే వ్యాపారం భావన అన్నమాట. ఊహ లౌకికమైనది. భావన అలౌకికమైనది. ''సాధారణ - చర్వణ - స్పందన - భావన - వ్యంజన'' అనేవి అలౌకిక వ్యాపారాలు. అందుకే ''కవి భావన యోగశక్తి'' అన్నారు వేలూరి శివరామశాస్త్రిగారు. దానిమూలం చైతన్యంలో ఉంది. ''చైతన్యమును (Consciousness) నిర్వచించుట సాధ్యముకాదు. అది ఆలోచన, భావన, విషయ సంవేదనల స్ఫురణ'' అని బ్రహ్మసూత్రం (బ్ర.సూ. వ్యష్ట్యాత్మ - షష్ఠాధ్యాయము.) చెప్తోంది. ఊహ మనస్సంబంధి యైతే భావన బుద్ధి సంబంధమైనదని ఈ వివరణ చెప్తుంది. ''మనసస్తు పరా బుద్ధిః'' అన్నది ఉపనిషద్వాక్యము.

బాధపడునది గుండియ బడలిపోవు - నది శరీరము భావించునది మనస్సు
నాజని స్థానమగు రహస్యస్థలంబు - పొలంకువ యెఱుంగరాద యోగులకునైన
(రా.కల్ప. యుద్ధ. ఉప.6)

సృజన రహస్యం యోగులకైనా తెలియదని వివరించే ఈ సందర్భంలో 'భావించునది మనస్సు' అన్న చోట భావనను సామాన్యార్థంలో అంటే ఊహ అనే అర్థంలోనే విశ్వనాథ ఉపయోగించినట్లు కనిపిస్తుంది. ఆయనే ''ఉర్విలోన సుకవి యెల్ల భావనావధిగ చూచు'' అన్నారు. ఇక్కడ భావన చరమమైనదిగా అది బుద్ధివ్యాపారంగా నిర్ణయ మౌతుంది.

శ్రీ సన్నిధానం వారు భావనను Imagination అన్నారు. భావనను కుండలీకరణాల్లో 'ప్రతిభ' అని సూచించేరు. ''ఈ ప్రతిభనే ఆధునికులు భావనాశక్తి యనియు, ఆంగ్లమున Power of imagination అనియు వ్యవహరింతురు. ప్రతిభయను పదమును కాణే పండితుడు imagination అనియు, Thomas పండితుడు Faculty లేక Fancy అనియు భాషాంతరీకరించిరి. ప్రతిభ - శక్తి - ప్రతిభానము అను పదముల నాలంకారికులు పర్యాయ పదములుగా వ్యవహరించిరి'' (కా. ఆలం. సం. 119 పుట) అని ఈ అంశాన్ని వారు వివరించారు. దీనిని బట్టి చూస్తే ప్రతిభ - భావన ఒకటే అని Imagination Fancy ఒకటే అని అనిపిస్తుంది. కాని ఈ అభిప్రాయం సరికాదు. భావన ప్రతిభా మూలకమైనదే గాని - ప్రతిభ అంటే భావన మాత్రమే కాదు, అది అంతకంటె విస్తృతమైన శక్తి. భావన వ్యాపారము, ప్రతిభ శక్తి, కృష్ణశాస్త్రి భావనను శక్తిగా పేర్కొన్నారు. భావనాశక్తిని Imagination అన్నారు. ''భావనాశక్తి - బుద్ధి సూక్ష్మతకాదు. దానికంటె ఘనతరము'' అంటూనే '' ఈ భావనా శక్తి ప్రతి మానవునకును గలదు, అట్టిచో నందఱును కవులౌదురా? కాదు. దీనితో నితర పరికరములు కావలయును. తన్మయీభావన యోగ్యత, భావోద్రేకము దీనికి తోడు కావలయును'' (వ్యాసావళి - 2) అంటూ వివరించారు. ఆ ఇతర పరికరాలన్నీ భావనా వ్యాపారంతో కలిస్తే దానికి అపూర్వ వస్తు నిర్మాణక్షమత్వం సిద్ధిస్తుంది. ఆ సమగ్ర శక్తినే ప్రతిభ అంటారు. కవిత్వానికి

డా॥ యు. ఏ. నరసింహమూర్తి, విజయనగరం, మహారాజా కళాశాలలో
తెలుగు శాఖాధ్యక్షులుగా ఉన్నారు.

భావనాస్ఫోరకత్వం కావాలని వేంకట పార్వతీశ్వర కవులన్నారు. ఆ స్ఫురింప జేసే శక్తి ప్రతిభాశక్తి. భావన కంటే కల్పన ప్రతిభకు సన్నిహిత మైనది.

వర్డ్సువర్తు భావనను ప్రాథమికము **(Primary imagination)** పరిణతము **(Secondary imagination)** అని విభజించి విశ్లేషించేడు. ఆయన దృష్టిలో ప్రాథమిక భావన అవగాహనాత్మకమైనది. పరిణత భావన హేతు మూలకమైనది. ప్రాథమిక భావన మానవీయమైన సృజనకళ. పరిణత భావన అంతకంటె ఉన్నతమైనది. ఊహను కోరిన రూపాలలో కరువు తీర్చే శక్తి అది. ద్రవస్థితిలో ఉన్న ఊహలకు స్థిరమైన రూపాలేర్పడతాయి. ఒక విధంగా చెప్పాలంటే ఊహకు పునారచన భావన. వ్యక్తి నిష్ఠమైన, పరిపూర్ణమైన, అనంతమైన, దైవీయమైన, ప్రాపంచికమైన అవగాహనలన్నీ ఈ దశలో దార్శనిక శక్తి అనే హేతుమూలక శాణోల్లీఢములైన మణులుగా మలచబడతాయి. ఇది బుద్ధికి సంబంధించిన వ్యాపారం. పునరుత్పాదక సమర్థమైన ఈ రెండవ దశను కాలరిడ్జ్ **Fancy** అని గుర్తించేడు. **Fancy** కల్పనకు సంబంధించినది. అది భావన కంటె భిన్నమైనది. కాంట్ భావనా వ్యాపారాన్ని కాలరిడ్జ్ చెప్పిన ఉత్పాదకదశ **(Primary imagination)** పునరుత్పాదక దశల **(Fancy)** కంటె భిన్నమైన దశగా గుర్తించి దానికి సౌందర్య **(Aesthetic)** మని పేరు పెట్టేడు. మనవాళ్లు ''సౌందర్య మలంకారః'' అన్నారు. ఇది కల్పనా సంబంధమైన ఉన్నత స్థితి.

పాశ్చాత్య సాహిత్య లోకంలో కాల్పనిక యుగం అవతరించే పర్యంతం **Imagination Fancy** అనేవి సమానార్థకాలుగా ఉండేవి. ఈ రెండింటిలో **Imagination** ప్రముఖమైనదని డ్రైడన్ చెప్పేడు. వర్డ్సువర్తు - కాలరిడ్జ్ ఈ రెండింటి సామ్య - వైషమ్యాలను గూర్చి విస్తృతంగా చర్చించి అనంతర కాలంలోని విమర్శకులను, సిద్ధాంత కర్తలను ప్రభావితుల్ని చేసేరు. మేధో వ్యాపారమైన **Fancy** కన్న దార్శనిక స్థితి నందుకునే **Imagination** గొప్పదని వారు నిర్ణయించేరు. **"Genious like imagination is creative, and talent, like fancy, merely combinating"** అన్న కాలరిడ్జ్ **"Imagination, not 'fancy' should be used to refer to the creative or poetic Principle"** అని ఖండితంగా చెప్పిన వర్డ్సువర్తు భావనా వైశిష్ట్యాన్ని వెల్లడించేరు. కాల్పనిక ప్రకరణమంతా మేథో వ్యాపార సంబంధమైనది. 'మేధాధీర్ధారణక్షమా' అని వైజయన్తీ కోశం చెప్తుంది. షడ్విధబుద్ధి భేదాలలో మేధ ఒకటి. కల్పన మేథో వ్యాపారం కాబట్టి భావన బౌద్ధిక వ్యాపారం కాకుండా పోదు. రాజశేఖరుడు స్మృతి - మతి - ప్రజ్ఞ అని మూడు రకాలైన బుద్ధి భేదాలను వివరించేడు. 'అతిక్రాన్తస్య స్మర్త్రీ స్మృతిః వర్తమానస్య మన్త్రీ మతిః. అనాగతస్య ప్రజ్ఞాత్రీ ప్రజ్ఞా ఇతి. సాత్రిప్రకారాపి కవీనా ముదకర్త్రీ ( కా. మీ. చతుర్థి). ధ్యానావస్థలో వికసించిన ప్రజ్ఞాచక్షువు భావనాతేజాన్ని విరజిమ్ముతుంది. భావన అలౌకిక వ్యాపారము. కల్పన లౌకిక వ్యాపారము. ఈ రెండింటిమధ్య సమన్వయం కుదరనిదే కావ్యం అవతరించదు. అందుచేత ఇక్కడ హెచ్చులొచ్చుల విచారణ సరసమైనదికాదు. సమన్వయ సాధకుడైన కవి ఉపాధి భేదాన్ని బట్టి మాత్రమే ఆ రెండింటిలో ఎక్కువ తక్కువ లేర్పడగలవు. లౌకిక వాసన లేనిది కావ్యమే కాదు. అది అలౌకిక సీమల నందించే నిశ్శ్రేణిక.

రాబోయే దానిని తెలుసుకోగల ప్రజ్ఞ అనే బుద్ధి భేదం భావనా శక్తికి మూలమైనదే. అభిప్రాయం కూడా కొంత వివరణ సాపేక్షమైనది. అభినవగుప్తుడు భావాన్ని భావన - వాసన అని రెండు రకాలుగా గుర్తించేడు. భావన ఉత్పాదక శక్తి. వాసన వ్యాపకశక్తి, స్మృతి హేతుకమైన సంస్కారాన్ని వాసన అన్నారు.

వాసన ఉన్నచోట భావన అభివ్యక్తమౌతుందని లేనిచోట అభివ్యక్తం కాదని అభినవగుప్తుని సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ననుసరించే

రమ్యాణి వీక్ష్య మధురాంశ్చనిశమ్య శబ్దాన్ - పర్యుత్సుకో భవతి యత్సుఖితోఽపి జంతుః

తచ్చేతసా స్మరతి నూన మబోధపూర్వం - భావస్థిరాణి జననాంతర సౌహృదాని అన్న కాళిదాసు వాక్యం భారతీయాలంకార శాస్త్రానికి సంక్షేప సూత్రంగా స్థిరపడింది. వస్తు జగత్తుకు మానసిక జగత్తుకు ఉన్న సంబంధం ఇక్కడ కనిపిస్తుంది. మనం చూసే రమ్య దృశ్యాలు, వినే మధుర శబ్దాలు ఎన్నెన్ని జన్మలుగా మనను అనుసరించి వచ్చి మనలో ఇది అది స్పష్టంగా నిర్వహించరాని, అంత వరకు ఎరుగని కొత్త ఊహలను, భావాలను మనముందు ఆవిష్కరిస్తామో కాళిదాసు అందంగా చెప్పేడు. ఆద్యంతాలు లేని అర్థాన్ని అందుకోగలిగినవాడు కవి కాగలుగుతున్నాడు.

'వాగఙ్గ ముఖరంగేణ సత్త్వే నాభినయేనచ

కవేరన్త ర్గతం భావం భావయన్ భావ ఉచ్యతే' (నా.శా 7.2) అన్న భరతుని శ్లోకాన్ని వివరిస్తూ 'కవి హృదయంలో ఒక భావన ఉంటుంది. అది అనాదియైన పూర్వజన్మ సంస్కార ప్రతిభా రూపమైనది. దేశకాలాది భేదం లేకుండా సర్వసాధారణీ భావం చేత ఆస్వాదించడానికి చిత్త వృత్తి విశేషమే ఆ భావం' అని పుల్లెల శ్రీరామచంద్రుడు తమ ధ్వన్యాలోక వ్యాఖ్యలో వివరించారు. (ధ్వన్యా. 898 పు.) ఈ వివరణలో రెండంశాలు కన్పిస్తాయి. ఒకటి పూర్వజన్మ సంస్కారం ప్రతిభా రూపమైనది. రెండు - చిత్తవృత్తి విశేషమే భావన. ఈ రెండూ అభినవగుప్తుడు చెప్పిన ఉత్పాదక దశకు చెందినవిగా కాక వ్యాపక దశకు చెందినవిగా అంటే వాసనా లక్షణాలుగా గ్రహించవలసి వుంటుంది. ''ఈ భావనకే సాధారణీకరణమని నామాంతరము'' అన్న సన్నిధానం వారి అభిప్రాయం కూడా ఈ దశకు మాత్రమే పరిమిత మైన దనిపిస్తుంది. భావన అనేది పూర్తిగా చిత్తవృత్తి విశేషమే కాదనడానికి ఆధునికుల అభిప్రాయాలు కూడా సహకరిస్తున్నాయి. **"The instinct which creates the arts is not the same as that which produces art. The Creative instinct is, in its final analysis and in its simplist terms, an enormous extra vitality, a super - energy, born inexplicably in an individual, a vitality great beyond all the needs of his own - living - an energy which no single life can consume"** అని ప్రసిద్ధ నవలా రచయిత్రి పెరల్. ఎస్. బక్ ఒక ఉపన్యాసంలో **(Noble Lecture, December 12, 1938)** ఉద్ఘాటించింది. ఈ నేపథ్యంలో విశ్వనాథవారి

''కవితారూప తపస్సు చేసెదను శ్రీకంఠా! మనస్సంయమా

దివిధానంబులఁ జేతకాని తన్మైతినే, మూర్తసంవిత్కళా

యువతీ భోగ! హరింప జేయుటకు మారోడ్తుంజుమీ యింద్రియా

దివికారంబులు భావనా విమల వాక్సిద్ధంబు లేపారగన్ (రామా, కల్ప, అరణ్యకాండాంతము) చిత్తవృత్తిని నిరోధించే తపస్సొకటి. చిత్తవృత్తిని ఉపశమింపజేసే తపస్సొక్కటి. ఒకటి అలౌకిక ధ్యాన సంపన్నమైనది. ఇంకొకటి లౌకిక - ధ్యాన సమ్మిళితమైనది. ఒకటి నిర్వికల్ప సమాధి. ఇంకొకటి సవికల్ప సమాధి. చిత్తవృత్తి విశేషమైన వాసనా వాసితుడైన కవి భావుకతా పరవశమైన నిర్వికల్ప సమాధిని చేరుకున్న దశలో కావ్యావతరణం జరుగుతుంది. కావ్యానందం సిద్ధిస్తుంది. అది కవికొక్కడికే పరిమితం

కాదు. సహృదయులందరికీ అందుతుంది. అందుకే సన్నిధానం వారు ''ఈ భావనకే సాధారణీకరణమని నామాంతరము'' అని ప్రకటించగలిగేరు.

భావనా శక్తి బలీయమైనది. అది ఎవనిలో అంకురిస్తుందో వానిలో ప్రజ్వరిల్లుతుంది. దానిని సమర్థవంతంగా బయల్పరచినప్పుడే కవికి శాంతి లభిస్తుంది. ఆపని జరిగేటంతవరకూ కవిపడే యాతననే 'కృత్యాద్యవస్థ' అంటారు. ఈ అంశాన్ని పెరల్. ఎస్. బక్ చక్కగా వివరించింది **"Nor can individual keep himself from this process, because only by its full function is he relieved of the burden of this extra and peculiar energy - an energy atonce physical and mental, so that all his senses are more alert and more profound than another man's, and all his brain more sensitive and quickened to that which his senses reveal to him in such abundance that actuality over flows into imagination. It is a process proceeding from within. It is the heightened activity of every cell of his being, which sweeps not only himself, but all human life about him, or in him, in his dreams, into the circle of its activity" (Nobel Lecture, December 12, 1938)** ఈవిడ మాటల్లోని నిజమెంతో తెలుసుకోవాలంటే విశ్వనాథ పడిన అవస్థనిక్కడ అనుసంధించుకోవాలి.

''నా లోన శుష్కతృణంబు ముట్టించినావు దృగ్వహ్ని నీలలోహిత!'' (శ్రీగిరి శతకము)
''ఈ మనసు పెట్టెడు గిలిగింత లివ్వి తెలుసుకోలేకుండ నుంటి
గొంతులోఁదెమడగాఁ జుట్టి యలయించు నందమూర్నిలయ!'' (కులస్వామి శతకము)
''నీదెస భక్తియో యిద్ధి వ్యాధియో నిగిడి పద్యములు
గాదెలు త్రవ్వ భీమేశలింగ! ద్రాక్షారామ సంగ!'' (ద్రాక్షారామ శతకము)
''ఈ మనసూరుకో.. పోరుకోక పోనిమ్ము నాకేమి
ఈ మేను చలియించ చూడెఁ జలియించనిమ్ము నాకేమి (నందమూరు శతకము)
''నా గుండె పెకలించుకొంచు నా ప్రాణ నాళముల్ చీల్చు
వాగర్థముల తోడ నిన్నుబిలువ నీ పరమ నిశ్చలత
''స్వామి నాలోననే గుబ్బిసాడి భావము లుబ్బవలయు. (శ్రీగిరి శతకము)

జీవుని వేదనను వెల్లడించే ఈ విశ్వనాథ వాక్యాలలో భావనాశక్తికి గల బలమెలాంటిదో, అది ఎంతవరకు పెరల్. ఎస్. బక్ అభిప్రాయాలకు అనుభవ సాక్షికంగా ఉందో తెలుస్తుంది.

మనోగతము, ఇంద్రియాగతము, భావుకము అని చైతన్యం మూడు విధాలుగా వుంటుంది. భావుకతా చైతన్యం వస్తువును మనోగత చైతన్యానికి భిన్నంగా తనకు అనుకూలమైన స్థితికి మరలిస్తుంది. మనోగతచైతన్యం ప్రత్యక్ష జ్ఞానం ఆధారంగా ప్రవర్తిస్తుంది. భావుకతా చైతన్యం పరోక్ష వస్తు పరిజ్ఞానాన్ని గర్భీకరించుకుని ప్రవర్తిస్తుంది. వర్తమానాన్ని పరిగణించనిది భావనా వ్యాపారం. అది ఎప్పుడూ ఒక ఆభాసను సృష్టిస్తుంది. ఈ ఆభాస వాస్తవ విరుద్ధమైన దైనా వ్యక్తి ఇంద్రియగత చైతన్యానికి మాత్రం పరిమితమై తన ఉనికిని కలిగి ఉంటుందని సార్త్రే అభిప్రాయం అందుకే ఆయన భావనను **"Something which is nothingness in relation to the world and in relation to which the world is nothing"** అని నిర్వచించేడు. **(Aesthetic Meaning: Some Recent Theories. By Rekha Jahn 're.' P. 89)** వాస్తవము - భావన ఒక దానినొకటి అంగీకరించవు. అందుకే బోదలేరు **'Imagination makes a new - world'** అన్నాడు.

# ''జీసస్ క్రైస్ట్ నోట తెలుగు మాట''

- సంయుక్త కూనియ్యా

హోలీ బైబుల్ మత గ్రంథంలోని మహాపురుషుడు జీసస్ క్రైస్ట్, కాని జీసస్ క్రైస్ట్‌ని గురించి ఖచ్చితమైన వివరాలు తెలియవు[1]. జీసస్ క్రైస్ట్ ఎప్పుడు పుట్టాడు? ఎక్కడ పుట్టాడు? ఎక్కడ చనిపోయాడు? ఆయన మాట్లాడిన భాష పేరు ఏమిటి? వగైరా వివరాలు తెలుసుకునేందుకు, ఎందరో మహానుభావులు నిరంతరం ప్రయత్నిస్తూనే వున్నారు. అలాంటి వారిలో లెబనాన్ దేశానికి చెందిన **"Kamal Salibi"** ఒకరు. **"Let me invit you to participate in an attempt to resolve one of the most elusive of historical mysteries: The Jesus question"[2]** అంటూ ప్రారంభించి, మూడు పుస్తకాలు రచించారు. ఎన్నో పరిశోధనాత్మకమైన విషయాలను ప్రపంచానికి తెలియజేశారు. కాని ఇప్పటికీ ముఖ్యమైన ప్రశ్నలు, ప్రశ్నలుగానే మిగిలివున్నాయి.

**"Encyclopedia Britannica"[3]**లో జెరుసలేంలో జీసస్ సమాది వున్నదని చెప్పబడుతున్న చర్చ్ 336 AD లో **Constantine The Great** కట్టించాడు. **614AD**లో **Persians** ఆ చర్చ్‌ని తగుల బెట్టారు. **Modestus** తిరిగి చర్చ్ కట్టారు. 1009 AD లో **"Caliph Al - Hakim"** ఈ చర్చ్‌ని నాశనం చేశాడు. **Byzantine Emperor "Constantine Monomachus"** తిరిగి చర్చ్ కట్టించాడు. 12వ శతాబ్దం నుండి **"Crusaders"** తిరిగి చర్చ్‌ని కట్టటం ప్రారంభించారు. అప్పటి నుండి, నిప్పు, నీరు, భూకంపాల వలన చర్చ్ పాడవుతూ వుండటం వలన చర్చ్‌ని తిరిగి రిపేర్ చేస్తూ రీమోడలింగ్ చెయ్యటం తప్పని సరయ్యింది. ఇప్పుడున్న చర్చ్ **1810 AD** కి చెందినది. **Structurally weak, Aesthetically Unsatisfying** గా వున్న ఈ చర్చ్, క్రిష్టియన్ మతస్థులకు చాలా ముఖ్యమైన పవిత్ర స్థలంగా మారింది. క్రైస్తవ మతానికి చెందిన **Greek, Roman, Armenian, Coptic"** చర్చ్‌లకు చెందినవారు ఈ చర్చ్‌లోని కొన్ని భాగాలను తమ ఆధీనంలో వుంచుకొని క్రమప్రకారం **"Services"** జరుపుతున్నారు.

క్రీ.శ. 4వ శతాబ్దం నుండి ఈ చర్చ్ జీసస్ క్రైస్ట్ చనిపోయిన స్థలంగాను, ఆయన్ను సమాధిలో వుంచిన స్థలంగాను, తిరిగి జీసస్ సజీవుడైన స్థలంగాను గుర్తించబడినప్పటికి, నిజంగానే ఈ స్థలంలో అవన్నీ జరిగాయా? అన్నది భీకరమైన వాదనలకు గురౌతున్నది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, క్రీస్తుశకం తొలి మూడు శతాబ్దాలలో క్రైస్తవులు ఈ స్థలం యొక్క **Continuous Athentic Tradition**న్ని కాపాడారా? అంటే, 'లేదు', అని తెలుస్తుంది. **66 AD** లో జెరుసలెం చర్చ్ **Fled to "Pella", 70 AD** లో **"Titus"** జెరుసలెంని నాశనం చేశాడు, 135 AD లో **Hadrian** తిరిగి నగరాన్ని నాశనం చేశాడు. విగ్రహారాధన **(Pagan)** చేసే **"Aelia Capitolina"** నగరాన్ని నిర్మించాడు. ఇప్పుడు జీసస్ క్రైస్ట్ సమాది వుందని చెప్పబడుతున్న స్థలంలో అప్పుడు **Venus** దేవతకి గుడి కట్టాడు. జీసస్ క్రైస్ట్ మరణానికి గుర్తుగా వున్న స్థలాన్ని క్రైస్తవులు సందర్శించకుండా వుండేందుకు ఈ ప్రయత్నం చేసి వుండవచ్చును. కాని ఆ కాలంలో క్రైస్తవులు తమ ధ్యాసని జీసస్ సమాది వున్నదని చెప్పబడుతున్న స్థలం వైపు కేంద్రీకరించినట్టు ఖచ్చితమైన ఆధారాలు లేవు. **War, Destruction, Confusion**ల వలన ఖచ్చితమైన సమాచారాన్ని భద్రపరచలేక పోయి వుండవచ్చును. **"It may well be the very place where Jesus died and was buried; no rival site is supported by any real**

---

కుమారి సంయుక్త కూనియ్యా, జూబ్లీహిల్స్, హైదరాబాద్, పరిశోధక విద్యార్థిని
ఇటీవలే బహరైన్ నుండి వచ్చారు.

evidence, but it is not certain that knowledge of the exact spot was continuously preserved in the early, turbulent days of the Church, so complete certainty is now unattainable" అని వివరం వ్రాసి వుండటం వలన, నిజమైన, నిజాలను తెలియజేసే ఆధారాలు హోలీ బైబుల్లో ఎక్కడున్నాయో? వెదకవలసిన అవసరం ఏర్పడింది.

Russian Orientologist Professor Sergei Alexeyeu" Jesus Christ 16 సంవత్సరాలు India లోను, Tibet లోను గడిపినట్టు, క్రీ.శ. 19వ శతాబ్దంలో ప్రయాణించిన Russian Newsman మరియు Nikolai Notovich ద్వారా తెలుస్తుందని తెలియజేశారు. కొంత మంది బుద్దిస్ట్ లామాలు జీసస్ క్రీస్తుని ''భారతీయ ఋషి''గా నమ్ముతున్నారని కూడా తెలియజేసివున్నారు.[4] ''ఇండియాలో జీసస్'' అనే పుస్తకంలో[5] భవిష్యపురాణంలో, భవిష్యపర్వంలో (300 BC నుండి 78 AD వరకు అంటే 310 BC నుంచి 4BC ప్రాంతం వరకు జరగబోయే భవిష్యత్తు వర్ణించబడి వుంది).

''ఈశపుత్రంచ మాం విద్ధి,
కుమారీగర్భ సంభవం
మ్లేచ్ఛ ధర్మస్య వక్తారం,
మసీహోహం సమాగతం:''

అంటే ఈశ పుత్రుడన్న పేరుతో కుమారీ గర్భ సంభవుడైన ప్రవక్త మ్లేచ్ఛ ధర్మాన్ని మ్లేచ్ఛ దేశాలలో స్థాపించే నిమిత్తం వారి శకకర్తగా జన్మిస్తాడు! అతడిని 'మసీహో' (Messaiah) అని పిలుస్తారు అని స్పష్టంగా వ్రాశారు.

2500 సంవత్సరాలకు పూర్వమే Megalithic People చెక్కిన రాతి శిలువ (Stone Cross) లను గురించి, Archaeological వివరాలను, సహృదయంతో నాకు తెలియజేసిన 'శ్రీ నాగిరెడ్డి' గారికి నా కృతజ్ఞతలు.

ఆంధ్రప్రదేశ్‌లోని, కమ్మం జిల్లా, గుండాల మండలంలోని, Galabha గ్రామం[6]లో Cruciform Anthropomerphic male and female figures చాలా దొరికాయి. కర్నాటక రాష్ట్రంలో కూడా Burialsలో Cruciform Shape లో చెక్కబడిన రాతి Crossలు దొరికాయి.

తమిళనాడులో, North Arcot Districtలోని Motturu గ్రామంలో దొరికిన Cruciform first of its kind గా చెప్పబడింది.

కంచన్నపల్లి గ్రామం దగ్గర ''బొర్రబోతుని శాఖ''లో కూడా రాతి క్రాస్‌లు దొరికాయి. రాతిక్రాస్ ఎత్తు 2.10 మీటర్లు, వెడల్పు 1.76 మీటర్లుగా వున్నవి.

Galabha గ్రామంలో మూడు రకాల క్రాస్‌లు దొరికాయి. మొదటిది సాదారణమైన క్రాస్, ఇది మగ వారికి సంబంధించిన క్రాస్‌గా చెప్పబడింది. రెండవ రకం క్రాస్‌లో స్త్రీ ఛాతి చెక్కబడి వుండటంవలన, ఇది స్త్రీకి సంబంధించిన క్రాస్‌గా చెప్పబడింది, మూడవది కూడా స్త్రీకి సంబంధించిన క్రాస్.

జీసస్ క్రీస్తు పుట్టుకకు పూర్వమే దక్షిణ భారతంలో శిలువ లుండటం గమనించదగ్గ విషయం. నిందితులను వొంటి స్థంభానికి కట్టి వధ్యశిల దగ్గరకు వూరేగించుకెళ్ళటం మనకున్న పాత పద్ధతే.

**Crucifixion, Sewish** వారి న్యాయవాద పద్ధతికి సంబంధించిన శిక్షకాదు[7] **Crucifixion** శిక్షని, పర్షియన్స్, అస్సిరియన్స్, ఈజిప్షియన్స్, కార్తజీనియన్స్, సైతియన్స్, గ్రీక్స్, రోమన్స్, పురాతన జర్మనీవారు పాటించేవారు. ఆంధ్రప్రదేశ్‌లో పురాతన కాలానికి సంబంధించిన గ్రీకు, రోమన్‌నాణ్యాలు విరివిగా లభించి వుండటంవలన, ఆ కాలంలో గ్రీకులు, రోమన్లు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారని తెలుస్తుంది. 'అందారె **(Andarae)** కు కుడ్య పరివేష్టితమైన ముప్పై పట్టణాలున్నాయన్నాడు ప్లినీ''[8] అతడు ఆ పట్టణాల సైన్యాన్ని అభివర్ణించాడు; మచిలీపట్టణానికి పశ్చిమంగా 19 మైళ్ళ దూరంలో ఉన్న శ్రీకాకుళం అత్యంత ప్రాచీన ఆంధ్రరాజులకు సంబంధించిన రేవు పట్టణమని చెప్పబడింది. కాని ఆ పట్టణం నది గతి మార్పువల్ల నాశనమైంది. క్రీ.పూ. 300 ప్రాంతంలో ''చంద్రగుప్త మౌర్యుడు, మెగస్తనీస్‌ల రోజులలో ద్రవిడ ప్రజ అయిన ఆంధ్రజాతి భారతదేశ తూర్పు తీరంలోని గోదావరి - కృష్ణా డెల్టాలను ఆక్రమించింది. ఆ ఆంధ్రజాతి ఇప్పుడు తెలుగు మాట్లాడే పెద్ద జనాభాగా ప్రతిబింబిస్తున్నది. దీని సైనిక శక్తి ప్రాశిరాజు చంద్రగుప్త మౌర్యుని సైనిక బలానికి రెండవ స్థానంలో వుంది. ఆంధ్రభూమిలో కుడ్య పరివేష్టితమైన ముప్పై నగరాలే కాక ఇంకా ఎన్నో గ్రామాలున్నాయి. దాని సైన్యంలో 10000 కాల్బలం, 2000 అశ్విక దళం, 1000 గజబలం ఉంది. ఈ రాజ్య రాజధాని కృష్ణ దిగువలో ఉన్న అప్పటి శ్రీకాకుళం అని విశ్వసించబడుతుంది. ఇది ఏ చక్రవర్తి ఆధీనంలోనో ఉన్న సామంత రాజ్యంగా కాక, ఒక సర్వ స్వతంత్ర తెలుగు రాజ్యంగా ఉంది. మరో తెలుగు రాజ్యం కళింగ. దీని రాజధాని పిష్టాపురం, ఇప్పుడది తూర్పు గోదావరి జిల్లాలోని పిఠాపురంగా పిలవబడుతున్నది. కళింగం కొంతవరకు ఆర్య ప్రభావానికి లోనైనప్పటికీ స్వతంత్రమైనదే. మిగిలిన దక్షిణ భారతాన్ని ఆంధ్రులు, సవరలు, పుళిందులు, మూషికలు లాంటి అనార్య తెగలు ఆక్రమించాయి. ఋగ్వేదంలో 'దక్షిణాపథం' అనే మాట కనిపించినప్పటికీ బ్రాహ్మణాల కాలంలో మాత్రమే దక్షిణభారత ఆర్యీకరణం **(Aryanisation)** మొదలైంది.'

పైన చెప్పబడిన విషయాల్లో, అతి ముఖ్యమైనది 'మూషికలు' అనేవారు దక్షిణ భారతంలో వున్నారు. మూషికలను గురించి **Holy Bible** ల్లోని **Old Testament** లో **Numbers Chapter - 26** లో **Verse - 58 "These are the families of the levites: The family of the Libnites, the family of the Hebronites; the family of the Mahlites, the family of the Mushites, the family of the korathites; and Ko'hath Begat Amram"** అమేరమ్ కుమారుడే **Moses. Mushites** గా చెప్పబడిన మూషికలు దక్షిణ భారతంలో నివసించారు.

గుంటూరు జిల్లాలోని అమరావతిలో క్రీ.పూ. రెండవ శతాబ్దానికి చెందిన శిల్పం లభించింది దీనిపేరు **Great Renunciation.** జగ్గయ్యపేట టైపుకు చెందిన **Yakshi** శిల్పం కూడా గుంటూరు జిల్లాలో దొరికింది. ఇది కూడా క్రీ. పూ. రెండవ శతాబ్దానికి చెందింది.[9] కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో జీసస్ క్రైస్ట్‌కి పూర్వం, నగరాలు, నాగరికత వున్నవని నిరూపణ అవుతున్నది.

**Holy Bible Newtestament, Matthew, Chapter - 2 Verse - 18 "In Rama was there a voice heard lamentation, and weeping and great mourning, rachel weeping for her children and would not be comforted, because they are not".**

**Prophet** అయిన **Jeremy** వాఖ్యాలు నిజమయ్యాయి. జీసస్ క్రైస్ట్‌ని చంపే ప్రయత్నంలో, **Herod** మహారాజు రెండు సంవత్సరాల వరకు వున్న మగ పిల్లల్ని చంపించాడు, ఇది జరిగింది

'రామ' లో అని బైబుల్ ద్వారా తెలుస్తుంది. కాబట్టి జీసస్ క్రైస్ట్ రామాలో పుట్టాడని నిస్సందేహంగా తెలుస్తుంది.

"Sir Henry Rawlinson and the recall of dilmun" book లో "There was great trade between this part of the coast and India during the early ages of Islam, in so much that the spears used throuhout Abrasia, being formed of "Indian Bamboos" Lanped on this shores, were known As Ramah-el-Kattiyeh".

Early Islamic Period వరకు భారత దేశాన్ని అరేబియా దేశంవారు "Ramah" (రామ) అని పిలిచేవారని తెలుస్తుంది. కాబట్టి జీసెస్ క్రైస్ట్ భారత దేశంలో పుట్టాడు అనేందుకు ఎలాంటి సందేహంలేదు.

1991 క్రీ.శ.లో "Gulf News Daily" లో "2000 year old stones found in Bahrain, ... believe the stone may be Christian Tomb Stones, They are between a foot to two feet in size, said officials ఈ stones ఇప్పుడు Bahrain National Museum లో వున్నాయి. అందులో వున్న ఒక స్త్రీ చీర కట్టుకుని తలపై నుంచి ముసుగు వేసుకుని వుంది, ఆమె Full Hands Blouse ధరించి వున్నది. కుడి చెయ్యి దీవిస్తున్నట్టు వుంది, ఎడమ చేతిలో Coptic క్రిష్టియన్ సింబల్‌గా చెప్పుకునే పాసం (Eternal Thread, or, Sandal String, or Egyption Ankh) వినాయకుడి ఎడమ చేతిలో ఈ పాశాం వుంటుంది. శిల్పంలోని ఒక పురుషుడు అరచేతులున్న బనియన్ వేసుకుని, సాదా టైపులో పంచకట్టుకుని, కండువా భుజాన వేసుకుని వున్నాడు, కాబట్టి Early Cristianity కి చెందిన ఈ స్త్రీ, పురుషుడు ద్రవిడులని స్పష్టంగా అర్థం అవుతుంది. కాబట్టి క్రిష్టియానిటికి ద్రవిడులకి మధ్య వున్న సంబంధం ఏవిటి? అన్న ప్రశ్న తలెత్తుతున్నది.

జీసస్ క్రైస్ట్ మాట్లాడిన మాటలు పరిశీలిస్తే ఆయన తెలుగువారుగా అర్థం అవుతుంది.

Holy Bible, New Testament, Romans, Chapter - 8. Verse - 15 లో ... Whereby we cry Abba, Father" అని వుంది. తెలుగువారు తండ్రిని, అబ్బ అంటారు.

Holy Bible, Newtestament, Mark Chapter - 5. Verse - 41. "And he took the Damsel by the hand and said unto her 'Tali' - Thacumi' which is being interpreted "Damsel, I say unto the Arise" అని వుంది.

చనిపోయిందనుకున్న అమ్మాయి చెయ్యి పట్టుకుని జీసస్ క్రైస్ట్, 'తల్లి తాకుమీ' అని చక్కని తెలుగులో పలికారు. ఇప్పటికి తమిళనాడులో వున్న తెలుగువారు, వస్తిమి (వచ్చాము), పోతిమి (పోయాము) చెప్పుమి (చెప్పండి) వంటి పదాలతో నిండివున్న తెలుగు మాట్లాడుతూనే వున్నారు.

Holy Bible, Newtestament, Mark, Chapter - 7. Verse - 34 "And looking up to heaven he sighed and saith unto him "Eph'Phatha' that is be opened" ఈ మాటలు మాటలు సరిగారాని చెవిటివాని చెవిలో చేతి వ్రేళ్ళుంచి జీసస్ క్రైస్ట్ 'ఇప్పతా' అంటూ చెవిటివాడి నరాలు సడలించడం ద్వారా, చెవిటివాడు నరాలు సడలి చక్కగా మాట్లాడాడు, 'చిక్కుముడి ఇప్పతా', 'పొడుపుకథ ఇప్పతా' వంటి పదాలు తెలుగువారికి వున్నవే.

Holy Bible, New Testament, Mark, Chapter - 15. Verse - 34 "And at the ninth hour Jesus cried with a loud voice, saying, E Lo 'I', E-Lo' i La'ma Sa - Bach' Tha-Ni? Which is being interpreted, my god, my god, why hast thou forsaken me?"

జీసస్ క్రైస్ట్ చనిపోతూ అన్న పదాలలో, వాఖ్యాలను మాత్రం తీసుకుని, కామాలను ప్రక్కకు పెడితే, చక్కని తెలుగుభాష ప్రత్యక్షమౌతుంది.

"Eloi, Elo Ila Massa bachthani?

ఎలోయ్, ఎలో ఇలా మస్సా భక్తాని? = ఎందుకోయ్ ఎందుకిలా మచ్చులో భక్తుడ్ని వదిలేశావ్? 'జీసస్ క్రైస్ట్ భగవంతుడ్ని ప్రశ్నిస్తూ ప్రాణాలు వదిలాడు. కాబట్టి జీసస్ క్రైస్ట్ తెలుగువాడు అని గర్వంగా చెప్పవచ్చును. జీసస్ క్రైస్ట్ బ్రతికివున్నప్పుడు ఆయనకు 12 మంది శిష్యులు వుండేవారు. అందులో ఒకరైన **St. Thomas, India** లోని మద్రాసులో చంపబడ్డాడు. ఆయన పేరున **St. Thomas Mount, St. Thomas Church** మైలాపూర్‌లో వుంది. జీసస్ క్రైస్ట్ సమకాలికుడైన **Thomas** దక్షిణాదిలో వున్నప్పుడు, జీసస్ క్రైస్ట్ ఎందుకు ఆంధ్రుడు కాకూడదు?

జీసస్ అనంతరం **Paul** అరేబియా దేశానికి వెళ్ళి, క్రిస్టియన్ మతవ్యాప్తి గావించాడు. ఈయన **Judaism** నుంచి క్రిష్టియన్‌గామారి, **Asia Minor, Greece** లలో క్రిష్టియానిటీని స్థిరపరచారు.

**Holy Bible, Newtestament, Galatians, Chapter - 1 Verse - 17 "Neither went I up to Jerusalem to them which were apostles before me but I went into Arabia, and returned again Dammascus".** అని **Paul** స్వయంగా చెప్పుకుని వున్నాడు. అరేబియాలోనికి చేరిందే బహరైన్ దేశం, కాబట్టి ఆకాలంలో **Paul** బహరైన్ దేశానికి వచ్చి, క్రైస్ట్ బంధువుల్ని కలసి, తనకు కావలసిన విషయాలన్ని తెలుసుకుని, తిరిగి డమస్కస్‌కి వెళ్ళి, అక్కడివారి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా క్రైస్తవ మత వ్యాప్తి చేశారు. బహరైన్‌కి, ఆంధ్రప్రదేశ్‌కి కొన్ని వేల సంవత్సరాలుగా రాకపోకల సంబంధం వుందన్న విషయం **Telmun Article** ద్వారా అర్థం అయివుంది. క్రైస్ట్ చనిపోయిన తర్వాత, అతని బంధువులు, ఆంధ్రప్రదేశ్ నుంచి, బహరైన్‌కి వెళ్ళి స్థిరపడినట్టు తెలుస్తుంది. బైబులులో **Bethany** అని వ్రాయబడిన ఊరి పేరు గ్రీకు బైబుల్లో **Koma** గా వ్రాయబడి వుంది. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లా, వెంకటగిరి తాలూకా, బాలాయ్‌పల్లె మండలంలో 'కామకూరు' అనే గ్రామం వుంది. ఇక్కడ అర్కియాలజీవారి సర్వేలో, నేనుకూడా పాల్గొన్నాను, **284 Stone Age Impliments, Nellore Museum** కి సమర్పించాను. ఈ గ్రామదేవత ఇవాలమ్మ **(EVE)** ఈ ఊర్లో విగ్రహారాధన చెయ్యరు, అన్ని ఇళ్లు తూర్పుకే వుంటాయి. **(Sun worship)** ఈ ఊర్లో కూనోళ్ళు కులపెద్దలు, **Holy Bible, Old Testament** లో, **Jeremiah, 22, Verse 28** లో **"Coniah"** పేరు చెప్పబడి వుంది. ఆ వంశంలోనే మదర్ మేరిని పెళ్ళి చేసుకున్న జోసెఫ్ జన్మించాడు, మారియమ్మ (మేరి), పేరు మనకున్నదే - ఈ ఊర్లో బృందాని బలిజ కులస్థులు ముఖ్య నివాసులు, బలిచ్చే జీవం నుంచి పుట్టినవారు బలిజ కులస్తులుగా చెప్పబడ్డారు. **Holy Bible, Old Testament** వారు **God Bal**కి పిల్లల్ని బలిచ్చేవారు, ఈ ఊరివారు బాలాజీగా చెప్పబడిన వెంకటేశ్వరుడిని పూజిస్తారు. ఈ ఊర్లో ఇటుక రాళ్లతో ఇళ్ళు కట్టరు, బహుశా **Bibel Curse** కి గుర్తయి వుండవచ్చును. ఈ ఊర్లో కొన్ని వందల **Glass manufacturing ovens** వున్నాయి. **Bible People Glass** తయారు చెయ్యటం తొలుత కనిపెట్టారు. ఈ ఊరివారిని గాజుల బలిజ వారని కూడా అంటారు. ఊరిచివర ఊరపాడు వుంది. ఇక్కడ తల్లి బిడ్డనెత్తుకున్న విగ్రహం వుంది. బహుశా మదర్ మేరీ, జీసస్ క్రైస్ట్ అయి వుండ వచ్చును. అబ్రహాంగా చెప్పబడిన **Abram 'UR'** నివాసి, కామకూరులో వున్న ఊరు ఇప్పుడు లేనందునవలన, ఆ ప్రదేశాన్ని ఊరపాడుగా చెప్పబడింది.

బైబుల్లో చెప్పిన ప్రదేశాలన్నీ యథాతథంగా ఈ ఊరి చుట్టు ఉన్నాయి. చివరి సారిగా జీసస్‌ని పట్టుకున్న స్థలం Kome = Bethany (కామకూారు), శిలువశిక్ష విధించిన స్థలం సిలవనూారుగాను, శిలువపైవుంచిన గోల్గోతా, గొల్లగుంటగాను, శిలువవుంచిన కొండ కొండగానే ఇంకా మిగిలి ఉంది, జీసస్ శరీరాన్ని వుంచిన గుహ, కామకూారి ప్రక్కన లింగారెడ్డిపల్లెలో వెంకటేశుడి గుండుగా పూజించబడుతున్నది. ఆ గుహలో వున్న రాతి పడక శవం వుంచేరకంగా తలదగ్గర వెడల్పుగాను, కాళ్ళ దగ్గర సన్నగాను వుంది. దీన్ని ఇక్కడివారు వెంకటేశ్వరుడి పాన్పు అంటారు. ఇలా ఎన్నో రకాల ఆధారాలతో జీసస్ క్రీస్ట్ తెలుగింటి వెలుగుగా నిరూపించుకుంటున్నారు. జీసస్‌ని ISSA (ISA) (ఈస) అని అసలు పేరుతో పిలిచేవారు. ఆయన్ని 'Pandera' అని కూడా పిలిచేవారు. పెండేరెడ్డి పల్లె కామకూారు దగ్గర వుంది. River Kishon పేరు Holy Bible లో అధ్యాయం 4 లో వాఖ్యం 7 లో వుంది. కృష్ణా అనే పేరుని మన దేశంలో నార్త్‌వారు కిషన్‌గా పిలుస్తారు, కృష్ణా నది ఆంధ్రులకు వుంది.

***Reference Books :***


1. "World Famous Religions Doctrines and Sects" Published by Pustak Mahal, Delhi, India. Page 66.
2. "Conspiracy in Jerusalem" The Hidden Origins of Jesus, By Kamal Salibi ***Published by :*** J.B. Tauris & Co. Ltd., London, England.
3. "Encyclopedia Britannica" Page 230, Volume 20., Encyclopedia Britannica, Inc., William Benton, Publisher = Year = 1972 A.D., Printed in the U.S.A
4. Did Christ Lived in India, Moscow Juse 30., ***Prnted in :*** **Deccan Chronicle**, Hyderabad., India, Thursday July, 1 - 1999. Page = 13.
5. ''ఇండియాలో జీసస్'' Page 98. Year 1996, by డాక్టర్ వేదవ్యాస్, I.A.S., Ph.D., యోగమిత్రమండలి, హైదరాబాదు.
6. Annual Administration Report of the Department of Archaeology and Museums for the year 1989 - 90, Andhra Pradesh, India. Page 6
7. "Manners and customs of the Bible", by Rev. James M. Free Man A.M. Page 394, A Complete Guide to the Origin and Significance of our Time - Honored Biblical Tradition., ***Publishers :*** **Baigent Books** Visakhapatnam, First Indian Edition 1996.
8. ''మరుగనపడ్డ వారసత్వం'' Page 18, తెలుగు సేత శ్రీ అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎమ్.ఎ., ఆంగ్లమూలం : Hidden Heritage, By శ్రీ సూరియన్ కాశీ పాండ్యన్, ఐ.ఎ.ఎస్., English Version 1987, ***Published by :*** Sterling Publishers Private Limited, ***Telugu Version :*** Telugu Academy 1989, Hyderabad, Andhra Pradesh.
9. Seculptural Heritage of Andhradesa, By M.L. Nigam, M.A., A.M.A. (London) F.R.A.S., Keeper, Salar Jung Museum, Hyderabad, A.P., Printed by The Director, Department of Publication and Press, Osmania University, Hyderabad, India.

# ప్రకృతిలోనే మనిషి అందాన్ని దర్శిస్తాడు

## (1939వ సం॥ నోబెల్ సాహిత్య పురస్కారోపన్యాసము)

మూలం : పార్ హాల్‌స్ట్రామ్ అనువాదం : కె. కృష్ణమూర్తి

ఫ్రాన్స్ ఎమిల్ సిలాన్‌ఫా తాను నివసించిన ప్రాంతం గూర్చి కాని, అక్కడి పరిస్థితుల గూర్చి కాని ఎక్కడా తన నవలల్లో పొందుపరచలేదు. ఫ్రాన్సులోని ఒక చిన్న ప్రాంతంలో ఇతడు జన్మించాడు. అక్కడే పెరిగి పెద్దవాడైనాడు. మొదటినుంచి కూడా తాను అనుభవించినస్థితిగతులనూ, తన చుట్టూ ఉన్న అంశాలనే గ్రహించి యదార్థాలనే తన రచనల్లో చూయించాడు. నిజాయితీతో పాటు పూర్తి కొత్త పద్ధతిలో సూక్ష్మమైన అంశాలను కూడ గ్రహించి రచనా వ్యాసంగం చేశాడు. చాలా సహజమైన వర్ణణలతో మనిషి మానసిక విశ్లేషణకు ప్రాధాన్యం ఇచ్చాడు.

తన శైలి ద్వారా సౌందర్యవంతమైన అంశాలను చక్కగా చూపించాడు. అతని రీతి కళాత్మకమైనది. సమగ్రమైన ఆచార్యత్వం అతని అనువాదాలను చదివినప్పుడు కూడ మనకు తెలుస్తుంటుంది. భాష పట్ల అతని పట్టు చాలా గొప్పది. ప్రకృతి వర్ణన అతని అద్భుతశైలికి ఉదాహరణ. మనిషికి ప్రకృతిని మించిన ఆనందకరమైన చోటు ఇంకెక్కడా లేదంటాడు. నవల అంతటా అతని ప్రతిభావంతమైన కూర్పు కన్పిస్తుంది, మనకు అనేక రంగుల కళావంతమైన దృశ్యాలు దర్శనమిస్తాయి.

అతని **"Tour de Force"** 'టూర్ డె ఫోర్స్' నవల తనకు ఎంతో కీర్తి ప్రతిష్ఠలను సంపాదించిపెట్టిన నవల. 1918లో నేష్నలిస్టులకు, కమ్యూనిస్టులకు మధ్య జరిగిన యుద్ధంలోని వినాశనం గురించి, తను చూసిందంతా, ప్రత్యక్షంగా అనుభవించిందంతా రాయటమే ఆ కీర్తి ప్రతిష్ఠలకు కారణం. తనుతాను సామాజిక పోరాటానికి అంకితం చేసుకొని యుద్ధానికి దారితీసిన పరిస్థితులను, జరిగిన వినాశనాన్ని చిత్రీకరిస్తూ ఈ నవలను రచించాడు. ఇట్లాంటి ఆలోచనలతోనే తాను చాలాకాలం జీవించాడు. వినాశనానికి దారితీసిన ఎటువంటి విషయాన్నైనా తాను వదిలిపెట్టలేదు.

ప్రజల అత్యంత పేదరికాన్ని తెలియజేస్తు 1919లో **"Hurskas Kurjuus"(Meek Heritage)** హుర్క్యాస్ కుర్జుస్ అనే నవల రచించాడు. ఈ నవలలో పేదరికం గురించి, పేదల ఆలోచనా విధానం ఎట్లా ఉంటుందో తెలియజేస్తూ రాసాడు. భూస్వాముల చేతుల్లో రైతు కూలీలు ఎన్ని బాధలు పడ్డారో, బానిసలుగా ఎంత దుర్భరమైన జీవితం గడిపారో, ఏ మాత్రం రక్షణ లేని వారి జీవితాలు ఎట్లా ఉన్నాయో వివరించాడు. యజమానుల చేతుల్లో వారి భవిష్యత్తు ఎంత అంధకార బంధురమో తెలియజేశాడు. తరతరాల నుండి వస్తున్న బానిస బ్రతుకులోంచి, సాధు స్వభావం నుండి వెలికి రమ్మని పిలిచాడు.

సిలాన్‌ఫా తీర్చిదిద్దిన ప్రముఖపాత్ర జూస్సీటైవోలా. ఈ రచయిత యొక్క ప్రముఖ నవలలో జూస్సీ కథానాయకుడు. ఈ పాత్ర చిత్రణకు ఎంతో శ్రమ రచయిత తీసుకున్నట్లు కనిపిస్తుంది. కానీ రచయిత ఇతనిని ఒక బలహీనమైన వాడుగా చిత్రీకరించాడు. జూస్సీ ప్రవర్తనను ఎవరు మెచ్చుకునే వారు కాదు. తమ జాతివారు కూడ అతనిని హేళన చేస్తారు, పరిహసిస్తారు. కాని ఇతనే తరువాత మరో సందర్భంలో పరిపూర్ణమైన వ్యక్తిత్వంగల వ్యక్తిగా మారతాడో లేదో అనేది ఎవరు చెప్పలేరు. ఇతనికి సరియైన భార్యకూడ దొరకదు. ఈమె మరో వ్యక్తిచేత తల్లి అయి ఆ బిడ్డకు ఇతనినే తండ్రిలా

శ్రీ కె. కృష్ణమూర్తి, హైదరాబాద్, సెంట్రల్ యూనివర్శిటీలో పి. హెచ్‌డి చేస్తున్నారు.

ఒప్పిస్తుంది. ఈ ఇరువురి మధ్య సంబంధం అంత నమ్మకంగా ఉండదు. ఎన్నో సమస్యలు బాధలు వారి చుట్టూ ఉంటాయి. ఇలా మొదట్లో అసమర్థుడుగా కనిపిస్తాడు జుస్సీ. రైతులు చేస్తున్న తిరుగుబాటుకు ఎంతో ఆకర్షితుడౌతాడు జుస్సీ. సామాజిక జీవితానికి విరుద్ధంగా జరుగుతున్న పోరాటానికి వ్యతిరేకంగా నిలబడతాడు. గుర్తించదగ్గ అభివృద్ధిని సాధించాలన్న ఆలోచన జుస్సీలో మొదలౌతుంది. ఇదే అతని వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది.

తన శక్తి సామర్థ్యాలను ఆలోచించి తెలుసుకుంటాడు. రైతుకూలీల పోరాటంలో కొనసాగగలనా లేదా అని ఆలోచిస్తాడు. తరువాత తానే ఆ పోరాటంలో ఒక ప్రముఖ పాత్ర నిర్వహిస్తాడు. అందరితో పాటు ఇతనూ రైతులు ఏర్పాటు చేసుకునే సమావేశాలలో పాల్గొంటాడు తనకు తోచింది మాట్లాడటం ప్రారంభిస్తాడు. ఇతని మాటలకు ఎంతో గౌరవం లభిస్తుంది. ఎందరో ఇతనిని అనుసరిస్తారు అది ఎంతో ఆనందాన్నిస్తుంది జుస్సీకి. ఇట్లాంటి గౌరవం ఆయనకు ఎంతో ఆత్మ స్థైర్యం పెంపొందిస్తుంది. ఇట్లాంటి అనుభూతిని తను ఎన్నడూ కూడ పొందలేదు. రైతు కూలీల పోరాటానికి ఎన్నో విధాలుగా కృషిచేస్తాడు. తను ముందుండి పోరాటం సాగిస్తాడు. ఆయుధాలు చేతబట్టి భూస్వాముల ఇండ్లను చుట్టిముట్టి వారిని మట్టుపెట్టగల శక్తిని సంపాధిస్తాడు. ఒకరోజు జుస్సీ పాల్గొని పోరాటంలో ఒక భూస్వామి మరణిస్తాడు. కాని ఆ నేరం జుస్సీ పై మోపటం జరుగుతుంది. నేష్నలిస్టులకు, కమ్యూనిస్టులకు జరిగిన యుద్ధంలో నేష్నలిస్టులు గెలుస్తారు. జుస్సీ నేరం చేసినట్లు చిత్రీకరిస్తారు. ఈ నవలలో ప్రధాన సంఘటనగా ఈ హత్యా సంఘటన ఉంటుంది. ఇది ఎంతో బాధాకరమైన అంశంగా ఈ నవలలో వివరించటం జరిగింది.

'హిల్ టు జా రాగ్నర్' అనే పుస్తకం యొక్క మొదటి భాగంలో జుస్సీ కూతుర్ని గురించిన కథ ఉంటుంది. ఎంతో ఆనందంతో సాగే ఆమె జీవితం ఎట్లా ఒక ధనిక కుటుంబంలో సేవకురాలిగా మారుతుందో తెలియజేస్తూ ఎన్నో విషాద సంఘటనలను చేర్చి 1923లో ఈ రచనను చేసాడు. ఇది ఒక చిన్న నవల. ఇందులో ఎన్నో చేదు అనుభవాలను వ్యక్తం చేయటం జరిగింది. ప్రకృతి ప్రసాధించిన అమ్మాయిలా ఈమె ఎంతో అమాయకత్వంగా ఏమి తెలియని వ్యక్తిలా ఉంటుంది. తను పనిచేసే ఇంటి యజమాని కొడుకు చేత మోసపోతుంది. తరువాత జరిగే పరిణామాలను కూడ అర్థంచేసుకోదు. అనారోగ్యం వల్లే అన్నీ జరుగుతున్నాయని నమ్ముతుంది. జరిగేదంతా తన కర్మానుసారం జరుగుతుందనుకుంటుంది. ఆ విధంగా తన వ్యవహారం ఆత్మహత్యకు దారితీస్తుంది. అసాధారణమైన అమాయకత్వంతో నిండిన ఈ పాత్రను రచయిత కవితాత్మకంగా చిత్రీకరించాడు. అంతే కాకుండా ఎంతో లోతైన జాలి గుణాన్ని రచయిత ఈ పాత్రలో చొప్పించాడు.

ఈ తరహా పద్యాకృతి యొక్క లోతైన ప్రభావం 1931లో వచ్చిన **"Nuorena Nukkunut" (The Maid Silja)** పై కనిపిస్తుంది. రచయిత సిలాన్‌పా రచనలలో ఇది ఎక్కువ ప్రఖ్యాతి గాంచింది. హిల్ టు మాదిరిగానే సిల్‌జా కూడ మధ్య తరగతి కుటుంబం నుండే వచ్చింది. కాని అంత పేదరికం అంత అమాయకత్వం ఉన్న వ్యక్తికాదు. ఈమెను పూర్తి భిన్నమైన కోణంలోంచి చిత్రీకరించటం జరిగింది. ఈమె తన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ సున్నితమైన మనస్తత్వంతో పవిత్రంగా సాగిన వ్యక్తి. సిల్‌జా నిత్యం పూవులా వికసిస్తూ ఎంతో అందాన్ని ప్రదర్శిస్తూ, నిరంతరం వెలిగే దివ్వెలా ఉంటుంది. ఏ మాత్రం కనిపించని పేదరికంతో తన జీవనోపాదికి సరిపడునట్లుగా

సంపాదించుకుంటుంది. సిల్జా కథ చాలా సాధారణమైనది, కాని ఎంతో అర్థవంతమైన పాత్ర ఈమెది. తను ఒక ఇంటిలో పనిచేస్తుంది. కాని ఈమెను ఎట్లాంటి విషయాలు కాని, సంఘటనలు కాని ప్రభావితం చేయలేవు. తన చుట్టూ జరుగుతున్న సంఘటలేవి తన అంతరార్థాన్ని మార్చలేవు. ఆమెకు ప్రేమ తెలుసు. తనకూ ఒక ప్రేమగ కథ ఉంది. కాని ఒక సీతాకోక చిలక జీవితమంతే తన ప్రేమ జీవితం. తను ఒక కాలేజి పిల్లవాడిని ప్రేమిస్తుంది. అనుకొని పరిస్థితిలో తనను వదిలి ప్రియుడు వెళ్ళిపోతాడు. ఐనా సిల్జా ఎటువంటి ఫిర్యాదు చేయకుండా గతంలో తన ప్రియుడితో గడిపిన అద్భుత సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా జీవిస్తుంది.

1918లో జరిగిన యుద్ధంలో కూడ తను ఎట్లాంటి భయానికి గురికాక ధైర్యంగా ఒంటరిగా జీవించింది. ఆమె మొదటి నుండి ఎటువంటి జీవితం గడపాలని కలలు కనేదో అట్లాంటి జీవితమే ఎల్లప్పుడూ గడిపేది. తనకు క్షయరోగం అని తెలిసి కూడ బయపడకుండా జీవిస్తుంది. గతంలోని మరిచిపోలేని జ్ఞాపకాలకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ తన చివరి గడియకోసం ఎదురుచూస్తుంది. తన వ్యాధి ఇతరులెవరికి అంటకుండా ఉండాలని తన యజమాని అనుమతితో ఆ ఇంటికి కొంత దూరంలో ఉన్న ఇంట్లో ఒంటరిగా జీవిస్తుంటుంది. తనను పట్టించుకునే వారెవరూ ఉండరు. భవిష్యత్తు మీద ఆశేది లేకుండా, తనకు దగ్గరలోనే ఉందని తెలిసిన తన అంతిమ ప్రయాణానికి ఎంతో ఆనందంగా ఎదురు చూస్తుంటుంది. కాని తనగతంలో ప్రేమ స్మృతులు, మధురాతి మధురమైన సన్నివేశాలు, సంఘటలను నెమరేసుకుంటూ ఆనందంగా రోజులు గడుపుతుంది. ఈ సిల్జా పాత్ర ద్వారా చేదైన నిజాల నుంచి కూడ ఆనందాన్ని అన్వేషించటం మానవ మస్తిష్కానికి, మానవ అందమైన స్వభావానికి తార్కాణాలుగా చెప్పటం జరిగింది. ఈ రచన ద్వారా ఒక పరిపూర్ణమైన చక్కని పద్యాకృతికి వారసుడిగా రచయిత నిలిచిపోయాడు. అంతే కాకుండా రచయిత యొక్క భావ ప్రవాహం, వర్ణనా నైపుణ్యం గ్రామీణ వాతావరణాన్ని కల్పించటంలో స్పష్టంగా తెలుస్తుంది. సాధారణమైన పద్ధతిలో అతి సామాన్య విషయాలను తన లక్ష్యంగా ఎన్నుకొని తన కళ్ళకు అందమైందంతా వస్తువుగా స్వీకరించాడు. ఎటువంటి అంశాన్ని కూడ వదిలి పెట్టకుండా కొన్నిసార్లు లెక్క చేయకుండా వాస్తవికమైన అందాల్ని దర్శించి విశ్లేషించి వివరించాడు. సున్నితమైన స్వభావం కల చిత్రకారుడిగా సామాన్యులకు అందని అందాలను తాను అందుకొని అట్లాగే తన రచనలో చిత్రీకరించాడు.

తన చివరి నవల **"Ihmiset Suviyossa" (People in The Summer Night)** 'ఇమిసెట్ సువియోస' 1934లో రాసాడు. ఇందులో కట్టుబాట్లను పరిమితులను వదిలి తన జన్మభూమి స్వభావ స్వాపాలను గురించి రాయవలసిందంతా రాసాడు. పచ్చగా పెరిగిన చెట్లను, పరిశుభ్రమైన వాతావరణాన్ని, పొంగిపొర్లే నదుల ప్రవాహాన్ని కన్నులకు కట్టినట్లుగా వర్ణించాడు, ఎండా కాలంలోని ఆకుల తీయని శబ్దాల నుండి కలిగే ఆనందం ఎంత మధురమో తెలియజెప్పాడు. ఇది కేవలం సాహిత్య పిపాసతో కూడినదే కాక పరిపూర్ణమైన, అనంతమైన, స్వచ్ఛమైన, స్వేచ్ఛాపూరిత ఆనందం కోసం చేసిన గాఢ ప్రయత్నంలా కనిపిస్తుంది. స్వచ్ఛమైన అభిరుచికి ఆధారంగా పరిగణించి ఈ రచయిత యొక్క ఈ పుస్తకాన్ని మించిన పుస్తకం మరొకటి ఉండదని తలిచి, లోతైన మానవ పద్యాకృతికి ఆదర్శంగా శాశ్వతంగా నలిచిపోయె రచనగా దీన్ని పరిగణించక తప్పదు.

మీ సాహిత్య కృషికిగాను స్వీడిష్ అకాడమి వారు ఇచ్చిన విశిష్టమైన నోబెల్ బహుమతిని మీరు ఇప్పుడే అందుకున్నారు. అది ఎందుకోసం అందజేయడం జరిగిందో తెలుసుకున్నారు. అందుకు

కారణాలన్నిటినీ సంక్షిప్తంగా కుదించిన మాటలలో వ్యక్తం చేయడం జరిగింది. ఈ పురస్కారం అందుకునే సమయానికే మీరు ఎంతో గౌరవాన్ని కీర్తిని పొందగలిగారు. ఈ నోబెల్ బహుమతి ప్రధానోత్సవంతో మీరు మరింతగౌరవ మర్యాదలు పొందుతున్నారు.

మా అందరి సాహవాసంలో, సాంగత్యంలో మీరు ఎంతో ఆనందాన్ని పొంది ఉంటారు. నిరాడంబరమైన, విలువైన ఈ సమావేశం పండుగను స్ఫురింపజేస్తుంది. ఆ పండగ ఉత్సాహంలో మీరు ఈ గౌరవాన్ని అందుకుంటున్నారు. మాలో ఎవరికీ ఫెన్నిష్ భాష తెలియదు. కేవలం అనువాదాలలోనే మీ ప్రతిభను చూసి, మీరు సాహిత్యానికి చేసిన కృషిని చూసి, విని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. మీ సమగ్రమైన ఆచార్యత్వం పట్ల, మీ సాహిత్యం పట్ల ఎట్లాంటి సంశయాలు లేవు. మీ పరిపూర్ణమైన అవగాహన చాలా స్పష్టంగా ఉంది. ఇతర దేశాల వారికి కూడ అర్థమయ్యే విధంగా ఉంటుంది. ఎట్లాంటి భావావేశాలు లేని మీ భాష ఒక కళాత్మకమైన రీతిలో కొనసాగింది. మీ నేత్రాల ద్వారా ఉన్నది ఉన్నట్లుగా గ్రహించి చక్కగా రాసారు. మీరు ఎన్నుకున్న అంశాలు చాలా సున్నితమైనవి, అంతేకాక ప్రతి మాటలో ఎంతో సౌదర్యం మేళవించింది. దైనందిన ప్రకృతి జీవితంలోంచి అందాన్ని సృష్టించటానికి ప్రయత్నించారు. అందుకోసం మీరు పాటించిన పద్ధతి అవలంబించిన తీరు ఎంతో గొప్పగా ఉంచి మీ పనిని మీరు చేస్తూ పోయారు. ఒక రచయిత సృష్టించిన హాయిని కలిగించే రంగుల కల కన్నులకు దర్శనమౌతుంది. సరికొత్త కోణం నుంచి చూసే ప్రతి ఒక్కరికి అది తప్పకుండా అంగీకార్యమైనదిగా ఉంటుంది. కొన్నిసార్లు మీరు ఎటువంటి సంశయం లేకుండ ఒక కళాకారుడు ఎంత సిద్ధహస్తుడై కళల ప్రదర్శనకు పూనుకుంటాడో అట్లాగే సమగ్రమైన మూర్తీత్వం మీ పనిలో కనిపిస్తుంది. ఈ ప్రత్యేక లక్షణంతో సరళమైన పద్ధతి పట్ల మీకున్న ప్రతిభ ఏమిటో తెలుస్తుంది. ఇదే పద్ధతిలో మీరు మనుషులను వర్ణించిన తీరు అద్భుతం. ఇట్లాంటి వర్ణణలతో వ్యవసాయ కూలీకి మీరు కలిగించిన ఆనందం వారిపై బలమైన ప్రభావం చూపుతుంది. అతి సరళమైన పద్ధతిలో ఎంతో పరిపూర్ణతను సాధించారు.

మీ గొప్ప రచనలో ఎవరికి అంతు చిక్కని కొన్ని మాటలు కనిపిస్తాయి. 'సిల్జా'ను స్పర్శించిన ప్రతిదీ అద్భుతాలు నిండిన సామాన్య విషయంగానే కనిపిస్తుంది. విశ్వాసానికి, వాస్తవానికి దూరంగా ఏ రచయిత, ఏ కళాకారుడు ఉండాలనుకోడు. ఆ విధంగానే మీరు ఆనందంగా మీ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ ప్రస్తుత సందర్భంలో మీ దేశం యొక్క కీర్తి లోకం అంతటా వ్యాపిస్తుంది. మీ దేశ ప్రజలు ఎంతో శక్తిమంతులుగా, సాహసకృత్యాలు చేసిన నాయకులుగా మిమ్మల్ని చూసి గర్విస్తారు. మీదేశ ప్రజలు తల ఎత్తుకొని నడిచేటట్లు మీ ప్రతిభ అందరిలోను నిండుకొంటుంది. వాళ్ళలో కర్తవ్యం పట్ల విశ్వాసం. చివరి వరకు అట్లాంటి విశ్వాసంతో జీవిస్తారు. మీ కృషికి మా కృతజ్ఞతలు ఎల్ల వేళల ఉంటాయి. మా అభినందనలు మీకు మీ జాతికి సదా ఉంటాయి.

**జీవిత చరిత్ర**

ఫ్రాన్స్ ఎమిల్‌సిలాన్‌పా 16 సెప్టెంబర్ 1888లో ఫిన్‌లాండులోని 'లసటకంట' లో జన్మించాడు. ఒక చిన్న కుటీరంలో తల్లితండ్రులతో పాటు జీవించాడు. తండ్రి ఫ్రాన్స్ హెన్రిక్, తల్లి లొవిసా. 'కుమో' అనే లోయ ప్రాంతంలో ఎన్నో రకాల ఇబ్బందులకు లోనౌతూ జీవిస్తుంటారు. అక్కడి భలవంతుల దౌర్జన్యానికి తమ ఆస్తిపాస్తులను కోల్పోతారు. ఆ రోజుల్లో సంచార విద్యాలయాల ద్వారా ఎప్పుడో ఒకసారి విద్యాభ్యాసం జరుగుతుండేది. సిలాన్‌పా తల్లితండ్రులు తమ పిల్లవాన్ని దూరంగా

పంపి చదువు చెప్పించటం ఇష్టంలేక చదువుపట్ల ఉన్న ఉత్సాహాన్ని నిరుత్సాహ పరుస్తుంటారు. కాని సిలాన్‌ఫా తన సొంత తెలివితో చదివి 1908లో మెట్రిక్యులేషన్ ఎక్కువ మార్కులతో పాస్ అవుతాడు. తనకున్న ఉత్సాహంతో డబ్బును అప్పుగా తీసుకొని పై చదువులు చదువుతాడు. బయాలజి Subject తీసుకొని ఆ విషయంలో ఎంతో కృషిచేసి ఎన్నో సూక్ష్మాంశాలను తెలిసుకుంటాడు. ఈ విధంగా ఐదు సంవత్సరాలు గడిచిన తరువాత ఇతనికి డబ్బుసాయం ఆగిపోతుంది. గత్యంతరం లేక పరిక్షలను రాయకుండా తిరిగొస్తాడు. అప్పటికే తల్లితండ్రులు ఎంతో పేదరికంతో జీవిస్తుంటారు, తాను ఆ పేదరికాన్ని అనుభవిస్తూ వారితో జీవిస్తుంటాడు.

సిలాన్‌ఫా విద్యార్థి దశ ముగుస్తుంది. ఇంటి దగ్గరలో ఒక బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకొని అక్కడి పిల్లలకు పుస్తకాలను అందిస్తుంటాడు. పట్టణంలోని ఒక పత్రికకు తను రాసిన కథలను పంపిస్తాడు కాని అవి అచ్చువేస్తారనే నమ్మకం మాత్రం అతనికుండదు. కాని తాను రాసిన కథ ఆ పత్రికలో మొదటి పేజీలోనే అచ్చు వేస్తారు. ఆ పత్రికా సంపాదకుడు ఇతనికి ఉత్తరంతో పాటు కాస్త డబ్బును కూడ పంపిస్తాడు. తను రాసి పంపిన ఆ కథకు ఎంతో పేరొస్తుంది. ఎందరో ఎన్నో పొగడ్తలతో ఉత్తరాలు రాస్తుంటారు. ఇతనిని గొప్ప రచయితగా భావిస్తారు. తను రాసిన మరికొన్ని కథలు అదే పత్రికలో అచ్చువేయబడతాయి. ఒకరోజు ఒక ప్రసిద్ధ ప్రచురణ కర్త ఇతన్ని కలుసుకొని సిలాన్‌ఫా రాసిన సాహిత్యాన్నంతా పుస్తకంగా అచ్చువేస్తానని అడుగుతాడు. అందుకు సరిపడ్డ డబ్బు యివ్వటానికి కూడ సంసిద్ధత వ్యక్తం చేస్తాడు.

అదే రోజుల్లో అతని జీవితంలో మరో ఆశ్చర్యకరమైన సందర్భం ఎదురౌతుంది. ఒక రోజు జానపద నృత్యం చూద్దామని రంగస్థలానికి వచ్చి కూర్చుంటాడు. అక్కడో పదిహేడు సంవత్సరాల అమ్మాయి సిగ్గుతో నృత్యం చూస్తూ దూరంగా కూర్చున్నది సిలాన్‌ఫా గమనిస్తాడు. సిలాన్‌ఫా ఆ అమ్మాయిని సమీపించి ఆమెతో నృత్యం చేయిస్తాడు. ఆ అమ్మాయి పేరు సిగ్రిడ్ మెరియా, ఆమెనే సిలన్‌ఫా వివాహం చేసుకుంటాడు. ఆ దంపతులకు ఎనిమిది మంది సంతానం. కొన్నాళ్ళకు 1939లో ఆమె మరణిస్తుంది. అందుకు సిలాన్‌ఫా ఎంతో దుఃఖిస్తాడు. ఇలా తన జీవితం గడుస్తుండ గానే స్వీడిష్ అకాడమి వారు తను సాహిత్యంలో చేసిన కృషికి గాను నోబెల్ ప్రైజ్‌కు ఎన్నికైనట్లు ఉత్తరం వస్తుంది. ఆశ్చర్య సంఘటనలతో, అద్భుతమైనఘట్టాలతో జీవితం గడిపే ఇతనికి ఈ అవార్డు రావటం అద్భుతంగా అనిపించింది. తన జీవితంలో జరిగిన ప్రతి ఆశ్చర్య సంఘటన చారిత్రాత్మకంగా మిగిలి పోతుందనుకొంటాడు. తన జీవిత చరిత్ర తెలుసుకుంటే ఇదంతా సత్యమనే తెలుస్తుంది. 1936లో హెల్సీంకి యూనివర్సిటీ వారు ఇతనికి డాక్టరేట్ ఇవ్వటం అత్యున్నతమైన గౌరవ ప్రదమైన అంశంగా తలుస్తాడు.

సిలాన్‌ఫా రచించిన 'ది మేడ్ సిల్ జా' పుస్తకం దాదాపు అన్ని ప్రధాన భాషలలోకి అనువాదం చేయబడింది. 1916లో 'లైఫ్ అండ్ సన్', 1919లో 'మీక్‌హెరి డేజ్', 1919లో 'బిలొవ్డ్ ఫాదర్ లాండ్', 1923 'వర్డ్స్ ఆఫ్ ఏంజిలిన్', 1923 'హిల్‌టు జా రాగ్నర్', 1924 'అబౌట్ మై ఓన్ అండ్ టు మై ఓన్', 1924లో 'ఫ్రమ్ ది ఎర్త్స్ లెవల్', 1925 'శాంటిషీల్', 1928 'కన్ఫెషన్', 1930 'థ్యాంక్స్ ఫర్ ది మొమెంట్స్', 1931 'ది మేడ్ సిల్జా', 1934లో 'పీపుల్ ఇన్ సమ్మర్‌నైట్' లాంటి రచనలు ప్రసిద్ధమైనవి.

# మనసును రంజింప జేసే రంగుల ప్రపంచం

– సి. వి. సర్వేశ్వరశర్మ

'చూడగానే ఎంత అందమైన డ్రస్ వేసుకున్నారు' అనిపిస్తుంది కొందర్ని చూసేసరికి. 'మనం కూడా ఇటువంటి డ్రస్ వేసుకోవాలి' అని కోరిక కల్గుతుంది. అంతేకాదు తప్పనిసరిగా అటువంటి డ్రస్ కొంటారు.

అంతవరకూ బాగానే ఉంది. తీరా దానిని ధరించాక సౌకర్యంగా ఉండదు. పైగా ఆ డ్రస్ రంగు మీకు బాగుండక పోవచ్చు. మీ మొత్తం శరీరానికి ఆ డ్రస్, దాని రంగు నప్పలేదని స్పష్టమవుతుంది.

రంగుల్లేని ప్రపంచం రుచి లేని కూరలా ఉంటుంది. రకరకాల రంగులు వాటి షేడ్స్ మనకు మానసికంగా, శారీరకంగా ఉల్లాసాన్ని కల్గిస్తాయి. కొన్ని రంగులయితే మీలోని ఉత్సాహాన్ని మరింత అధికం చేసి మీ అందాన్ని బాగా పెంచుతాయి. మరి కొన్ని రంగులు మీలో నిరుత్సాహాన్ని కలుగజేస్తూ ఎంతో అసౌకర్యాన్ని సృష్టిస్తాయి.

మనం ధరించే దుస్తులు మనల్ని అందంగా చూపించాలి. సౌకర్యంగా ఉండాలి. చూసేవారికి ఆహ్లాదం కల్గించాలి. మనం ధరించే దుస్తులను బట్టి మన ఆలోచనలు ఉంటాయి. రంగుల ప్రభావం మన మనసుపై ఉంటుంది. ఈ విషయాలన్ని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**రంగు మీ సంగతి చెబుతుంది:** మీరు డ్రస్‌ను మీ కోసం ఎంపిక చేసుకోవడం లేదా మీ యింటికి ఏ రంగులు వేయించాలో తీసుకునే నిర్ణయం అంటే మీకు ఇష్టమైన రంగులు మీ సంగతిని బయట పెడతాయి. మీరు ఎటువంటి వ్యక్తి అయినది తెలియజేస్తాయి.

కొంత మంది డ్రస్‌కు ప్రాధాన్యత ఇవ్వరు. డిజైన్, రంగు, లేదా ఫాషన్ వంటి వాటిని పట్టించుకోరు. కనిపించిన డ్రస్ కొనుక్కుంటారు ధరిస్తారు. ఇటువంటి వారు సామాన్యులుగానే మిగిలిపోతారు. వారిలో ఏరకమైన అభిరుచి ఉండదు.

ఈ రకం వ్యక్తుల జీవనశైలి, ఆలోచనలు కూడా ఆరకంగానే ఉంటాయి. దేనిమీద అభిరుచి ఉండదు. పైగా వీరిలో ప్రతిభ లేదా ఆసక్తి వంటి లక్షణాలు పెద్దగా బహిర్గతం కావు.

మీరు ఈ కోవకు చెందిన వారయితే ఒక చిన్న మార్పును మీరు ప్రయోగించుకోండి. మీ మనసుకు నచ్చిన రంగు, డిజైన్ గల డ్రస్‌ను వారంలో ఏదో ఒక రోజున వేసుకోండి. ఆ రోజున మీ ప్రవర్తన, ఉత్సాహాలలో మార్పులను మీరు అంచనా వేసుకోండి.

మీ ప్రమేయం లేకుండానే ఆరోజు మీలో మీరే ప్రత్యేకత సంతరించుకున్నట్లు భావిస్తారు. పని ఏదయినా సాధించగల ఆత్మ స్థైర్యం ఏర్పడుతుంది. రోజంతా సరదాగా ఉల్లాసంగా గడుస్తుంది. అలా జరగకపోతే మీలో జడత్వం మిమ్మల్ని కౌగలించుకుని చురుకుతనాన్ని కాటేస్తోందని తెలుసుకోండి.

---

శ్రీ సి. వి. సర్వేశ్వరశర్మ, అమలాపురం, శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కళాశాలలో భౌతిక విజ్ఞాన శాస్త్ర శాఖలో రీడర్‌గా పనిచేసి రిటైర్ అయినారు.

**రకరకాల రంగులు:** రెడ్, బ్లూ, ఎల్లో రంగులు ప్రాథమిక రంగులు. ఈ మూడు రంగులను రకరకాల నిష్పత్తులలో మిశ్రమం చేస్తే అనేక ఇతర రంగులు వస్తాయి.

రంగుల్లో వెచ్చని రంగులు, చల్లని రంగులు ఉంటాయి. ఎల్లో, మస్టర్డ్, ఆరంజ్, లెమన్, బ్రిక్, కాకి, ఎల్లో బ్రౌన్, బ్లాక్, రెడ్, మెజెంతా రెడ్, బ్రాంజ్ రంగులను వెచ్చని రంగులు అంటారు.

బ్లూ, మావ్, పర్పుల్, లైట్ బ్లూ, వయొలెట్, లావెండర్ బ్లూ, వైట్, పింక్, స్కై బ్లూ రంగులు చల్లని రంగులు. ఇవిగాక బ్రయిట్ కలర్స్ (కాంతివంతంగా ఉంటాయి) మ్యుటెడ్ కలర్స్ కూడా మనకు కన్పిస్తూ ఉంటాయి.

ఫ్యుచ్‌సియా, బ్రయిట్ రెడ్, షాకింగ్ పింక్, ఆరంజ్ రెడ్, పింకిష్ బ్లూ, మెటాలిక్ బ్లూ, బ్రయిట్ గ్రీన్, పింకిష్ మెరూన్, మెరూన్ రంగులు బ్రయిట్ కలర్స్.

అదే విధంగా టెర్రాకోటా, మస్క్ మెలన్, పీచ్, గ్రీన్, కొరాల్, టానీ, పేల్ లెమన్, క్రీమ్, పింకిష్ బ్రౌన్, పింకిష్ బ్లూ, రోజ్ పింక్, బేయిజ్, గ్రే, డల్‌కాకి ఇవన్నీ మూగ రంగులు.

**మనసుపై ప్రభావం:** మనిషి మనసు రోజంతా ఒకేరకంగా ఉండదు. ఉత్సాహం, నిరుత్సాహం, చురుకు, చిరాకు ఇలా రకరకాలుగా ఉంటుంది. ఎంత క్రమశిక్షణకు అలవాటు పడిన మనిషి అయినా ఒకొక్కసారి మనసును పనిమీద లగ్నం చేయలేక విసుగ్గా అసహనంగా చిరాకుగా ఉంటాడు.

ఇలాంటి సమయాల్లో బ్లూ కలర్ దుస్తులు ధరిస్తే ఆ దుస్తులు మనిషికి మరింత చికాకును తెచ్చి పెడతాయి. మనసును అశాంతివైపుకు లాగుతాయి. అందుకే ఈ రంగంలోని నిపుణులు ఇలాంటి సందర్భాలలో రెడ్ కలర్ దుస్తులు ధరిస్తే మేలని సలహా ఇస్తున్నారు. మానసిక స్థితి కొంత మెరుగవుతుందని వారి అభిప్రాయం.

ధరించే దుస్తుల రంగును బట్టి శారీరకంగా ప్రభావానికి లోనవుతారు. పగలంతా శ్రమించి అలసి సాయంత్రం ఇంటికి వచ్చిన తరువాత ఎల్లో కలర్ దుస్తులు ధరిస్తే భలే రిలాక్సేషన్ ఫీలవుతారు. అదే లైట్ ఎల్లో కలర్ అయితే మనిషికి సులువుగా అలసట మరపించి చురుకుదనాన్ని కల్గించి ఆత్మవిశ్వాసం పెంచుతుంది.

ముదురు రంగులు అంటే డీప్ కలర్స్ కొంతమందికి అసలు సరిపడవు. అటువంటి కలర్స్‌గల దుస్తులు వేసుకుంటే లేని అనారోగ్యంతో వున్నట్లు తయారవుతారు. అయితే అందరి విషయంలోను ఇది నిజం కాదు.

కొంత మందికి డీప్ కలర్స్ మంచి అపియరెన్సు తెచ్చిపెడతాయి. పైగా ఆరోగ్యంగా వున్నట్లు కన్పిస్తారు. విచిత్రం ఏమిటంటే ఈ డీప్ కలర్స్ కొంత మంది మీద అసలు ఏరకమైన ప్రభావం చూపవని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

అయితే డీప్ ఎల్లో ధరిస్తే అనారోగ్యంగా కన్పించేవారు లైట్ ఎల్లో కలర్ దుస్తులు ధరిస్తే మేలుగా వున్నట్లు భావన పొందుతారు.

**దుస్తుల సెలక్షన్:** మనిషి చర్మం రంగు పుట్టుకతోనే నిర్ణయించబడుతుంది. ఎట్టి పరిస్థితులలోను ఆ రంగు మారదు. కొవ్వు కణజాలం, మెలానిన్ రంగు రెండూ కలసి చర్మం రంగును నిర్ణయిస్తాయి.

మన భారతీయుల చర్మం రంగు సాధారణంగా డబుల్ టోన్డ్‌గా ఉంటుంది. అందుకే ఆ చర్మం రంగుకి మాచ్ అయ్యే లేత - ముదురు రంగుల మిశ్రమ రంగులను ఎంపిక చేసుకోవలసిన అవసరం ఉంది. ఆవిధమైన కలర్ డ్రస్‌లను సెలక్టు చేసుకుంటే శరీర అందం బాగా పెరుగుతుంది.

ధరించిన డ్రస్ కలర్ మనిషి జుట్టు, కళ్ళు కూడా మెరుస్తూ కన్పించేటట్లు చేస్తాయి. మీకు ఎటువంటి కలర్ బాగా సరిపోతుందో తెలుసుకునేందుకు మీరు ఒక పని చేయాలి.

అరమీటరు పొడవుగల రెడ్, బ్లూ, ఎల్లో రంగు గుడ్డలు తీసుకోండి. ఒకొక్క గుడ్డ మీ గెడ్డం దిగువ భాగాన చర్మం పై వేసుకుని ఆ కలర్ మీకు ఎంతవరకూ నప్పిందో చూసుకోండి. పొరబాటున ఫలానా రంగు మీకు ఇష్టం అనే విషయం మనసులోకి రానీయకండి.

ఏ కలర్ మీకు బాగుంది, ఆ కలర్ ధరించినపుడు మీ కళ్ళు, జుట్టు కూడా మెరిసిపోతూ కన్పిస్తున్నాయో మీరే నిర్ణయించుకోవాలి. ఈ ప్రయోగం వల్ల మీకు ఏ ఏ రంగులు సరిపోతాయో ఒక ఐడియా వస్తుంది. దానిని దృష్టిలో ఉంచుకుని మీ డ్రస్‌ల కలర్స్ సెలక్టు చేసుకోవాలి.

మీరు ఇప్పటికే సెలక్టు చేసుకుని ధరిస్తున్న డ్రస్ మీకు సరిపడలేదనుకోండి. విచారించకండి, ఆ డ్రస్ పై మీకు సరిపడే రంగుతో ఉన్న చున్ని లేదా ఆ రంగు రాళ్ళున్న ఆభరణాలు ధరిస్తే మీ అందం పెరుగుతుంది. మీరు స్టయిల్‌గా వున్నట్లు కన్పిస్తారు.

**సందర్భాన్ని బట్టి డ్రస్:** మత పరమైన సందర్భాలలో సామాజిక ఆచారాలను బట్టి ఒకొక్కసారి డ్రస్ కలరు ముందే నిర్ణయించబడుతుంది. ఈ రంగు మీకు సరి పడకపోతే అదే రంగులో మీకు సరిపడే షేడ్ గల రంగును ఎంపిక చేసుకుంటే సమస్య పరిష్కారమవుతుంది.

ప్రతి రంగుకి కనీసం నాల్గు రకాల షేడ్సు ఉంటాయి. ఉదాహరణకు తెలుపు రంగు తీసుకోండి. వైట్ కలర్‌కి, వైట్, ఆఫ్ -వైట్, క్రీమ్, లైట్ క్రీమ్ ఇలా నాల్గు రకాల షేడ్స్ లభిస్తాయి.

బ్లాక్ అయితే బ్లాక్, స్టీల్‌బ్లాక్, బ్లూబ్లాక్, గ్రేయిష్ బ్లాక్ నాల్గురకాల షేడ్స్. ఎల్లో విషయంలో ఎల్లో, పేల్‌ఎల్లో, లెమన్, మస్టర్డ్ నాల్గు రకాల షేడ్స్ ఉంటాయి.

మాటలకన్నా బిగ్గరగా రంగులు మాట్లాడుతాయి. ఉదాహరణకు తెలుపు స్వచ్ఛత, శాంతి, సమైక్యతను చెపుతుంది. ఎల్లో, ఆరంజ్ కలర్స్ ఉత్సాహానికి ప్రతీకగా ఉంటాయి, వివేకానికి ప్రతిబింబాలు. బ్లాక్ విచారానికి సంకేతంగా భావిస్తారు.

**డ్రస్‌లు కొనేటప్పుడు:** దుస్తులు కొనేటప్పుడు కొంచెం శ్రద్ధ వహించాలి. ఏదో ఒక డ్రస్ శరీరం కప్పుకునేందుకు అని అనుకోకూడదు. కూరలు కొనడానికి వెళ్ళినపుడే మన ఇష్టా ఇష్టాలను బట్టి కొనుక్కుంటాం. డ్రస్‌ల విషయంలో కూడా సమయాన్ని కేటాయించుకోవాలి.

సాధారణంగా ఎవరైనా బట్టలు పెడితే ఒక పట్టాన అవి నచ్చవు. కారణం మీ కలర్ టేస్టు వేరుగా ఉండడమే. ఇష్టం లేని కొత్త డ్రస్ వేసుకుంటే పాత డ్రస్ వేసుకున్నట్లుగానే ఫీలవుతారు.

షాపులో, షోరూమ్‌లో వేలాడదీసిన డ్రస్‌లు ఆకర్షణీయంగా మనసును అటువైపు లాగేస్తూ ఉంటాయి. అంత మాత్రాన వాటిని కొనుక్కోకూడదు. ఆ షేడ్సు, కలర్స్ మీకు ఎంతవరకు నప్పుతాయో చూసుకోవాలి.

కొంతమందికి కలర్ బ్లయిండ్‌నెస్ ఉంటుంది. అంటే వీరికి అన్ని రంగులు కన్పించవు. పుట్టుకతో వీరికి ఈ లోపం సంక్రమిస్తుంది. వంశపారంపర్యంగా వస్తూ ఉంటుంది. దీనికి నివారణ లేదు.

ఈ కలర్ బ్లయిండ్‌నెస్ మగవారిలోనే ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రపంచంలోని అన్ని దేశాల్లోను, అన్ని తెగల ప్రజలలోను ఉంది. యూరోపియన్లలో ఎనిమిది శాతం మందికి ఈ లోపం ఉంది. ఎస్కిమోలలో అతి తక్కువ 0.8 శాతం ప్రజలకు ఈ లోపం ఉంది.

మరొక విశేషం ఏమిటంటే ఈ రంగుల ప్రపంచంలోని రంగులను చూసి ఆనందించగల అదృష్టం మానవులకు, కోతులకు మాత్రమే సాధ్యం. మిగిలిన జీవరాశికి తెలుపు - నలుపు మాత్రమే కన్పిస్తుంది.

మనం సినిమాల్లోను, నిజ జీవితంలోను బుల్ ఫైటర్స్‌ను చూస్తూ ఉంటాం. వీరు ఎద్దును రెచ్చగొట్టి, కోపం తెప్పించేందుకు రెడ్ కలర్ గుడ్డను ఉపయోగిస్తారు. ఈ గుడ్డను ఊపుతూ ఉంటే ఎద్దు రెచ్చిపోతూ ఉంటుంది.

నిజానికి ఎద్దుకి ఎరుపురంగును గుర్తించగలిగే దృష్టి ఉండదు. అసలు రంగుల వ్యత్యాసాన్ని ఎద్దు తెలుసుకోలేదు. గుడ్డను రెప రెపలాడించడం, ఎద్దు ముందు ఊపడం, దులపడంవంటి పనులు ఎద్దుకు ఉద్రేకాన్ని కలుగ జేస్తాయి.

స్తనజాతి జంతువులు (మనిషి, కోతి తప్ప) మిగిలిన అన్నిటికీ కలర్ బ్లయిండ్‌నెస్ ఉంది. రంగులను చూడగల మనిషి, కోతి పగటిపూట రంగులను చూస్తూ ఉల్లాసం పొంది హుషారుగా తిరుగుతూ ఉంటారు.

**బ్లూ లైట్ థెరపీ:** నెల వయసు గల పసిబిడ్డలకు కామెర్లు వస్తూ ఉంటాయి. తల్లి రక్తం 'ఓ' గ్రూపు బిడ్డరక్తం 'ఏ' లేదా 'బి' గ్రూపు అయితే బిడ్డ ఒక ప్రమాదం ఎదుర్కోవలసి వస్తుంది.

తల్లి రక్తం ఆర్. హెచ్. నెగటివ్ బిడ్డ రక్తం ఆర్. హెచ్. పాజిటివ్ అయినా బిడ్డ ఈ ప్రమాదానికి గురి అవుతుంది. ఇంతకీ ప్రమాదం ఏమిటంటే బిడ్డ శరీరంలో 'బిల్లీ రూబీస్' అనే పదార్థం ఎక్కువగా తయారయి రక్తం ద్వారా మెదడుకు జేరి బిడ్డకు ప్రాణహాని కల్గిస్తుంది.

చాలాకాలం ఈ వ్యాధికి సరియైన చికిత్స లేదు. మ్యూనిచ్‌లో ఒకశాస్త్రవేత్త 'బిల్లీ రూబిస' స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు బ్లూ కలర్ లైట్‌ను ఉపయోగించాడు. ఈ రంగు కాంతికి బిల్లీ రూబిస్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయింది.

ఈ ప్రయోగ ఫలితాన్ని 'బ్లూ లైట్ థెరపీ'గా మలచారు. ఒక గదిలో అనేక బ్లూ కలర్ లైట్లను అమర్చి ఆగదిలో గుడ్డలు లేకుండా బోసిగా శిశువులను ఉంచుతారు.

ఈ లైటు శిశువుల కళ్లమీద పడకుండా వారి కళ్లకు బ్యాండేజి వేస్తారు. రంగుకాంతి కంటిమీద పడి దృష్టి సామర్థ్యాన్ని దెబ్బతీయదు.

ఈ కలర్ లైటు ప్రభావం వల్ల శిశువు శరీరంలోని బిల్లీ రూబీస్ కరిగిపోయి మూత్రపిండాలను చేరి ఆ తరువాత మూత్రం ద్వారా శరీరం నుండి విసర్జించబడుతుంది. ప్రతి రంగు దీపపు కాంతి శరీరంలో ఏదో ఒక రోగానికి చికిత్సగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# నవ భారత ఆంధ్ర శిల్పి అనిసెట్టి

- విరియాల లక్ష్మీపతి

''నిదురపోరా తమ్ముడా నిదురలోనా గతమునంతా
నిముషమైనా మరచిపో''

అంటూ ఒక మహా కవితను రచించి - ఎందరో శోషించి నిర్భాగ్యులయిన తమ్ముళ్ళను గాన కోకిల గళంలో జోల పాడి జోకొట్టి - ఒక క్షణం సేపు సేద తీర్చిన మహాకవి అనిసెట్టి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసింది. భారత దేశం నాలుగు దిశలా - స్వాతంత్ర్య పోరాటం మహోధృతమైంది. స్వదేశ సంస్థానాలలో కూడా అక్కడక్కడ ప్రజలు - తిరుగుబాటు బావుటాలు ఎగరేశారు. రహస్యోద్యమాలు సాగించడం ఆరంభించారు. విభజించి పాలించాలనే సామ్రాజ్య వాద కుటిల నీతికి వ్యతిరేకంగా ప్రజలు కత్తులు, కఠార్లు, తుపాకులు, బందూకులూ ధరించి విజృంభించ నారంభించారు.

అలా జరిగిన విముక్తి పోరాటాలలో ముఖ్యమైనవి రెండు: ఒకటి దక్షిణాదిన తెలంగాణా సాయుధ పోరాటం, రెండోది ఉత్తర భారతాన కాశ్మీరు విముక్త్యోద్యమం. తెలంగాణా సాయుధ పోరాటానికి తెలుగు కవులు చాలా మంది ప్రతిస్పందిస్తే కాశ్మీరు విముక్తి పోరాటానికి స్పందించినది ఒకే ఒక తెలుగు కవి, అతనే అనిసెట్టి.

భరత మాతకు బంగారు కిరీటం కాశ్మీరం. నాటి సామ్రాజ్యవాదుల దాష్టీకానికి అతలా కుతలం అయి కళా విహీనమైంది. ఆ బంగారు కిరీటాన్ని, ఆదాష్టీకాన్ని, సామ్రాజ్యవాదాన్ని, కళావిహీనతను ప్రజల దౌర్భల్యాన్ని గ్రంథస్థం చేసి అందించిన మహా కవి అనిసెట్టి, తెలుగు తల్లి కిరీటానికి అమర్చిన కుచ్చుల వెండి కలికితురాయి అనిసెట్టి. అతనిది అంత అందమైన రూపం అతడు రచించినది ఆవర్జకమైన కవిత్వం. నడుస్తున్న కవితలా వుండేవారు అనిసెట్టి...

అనిసెట్టి స్వస్థలం నరసరావుపేట. నాటి నరసరావుపేట సాహితీ మండపానికి త్రివేణి సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వర్రావు, తెలుగు కవితకు నవ్యాభరణాలు అందించిన కుందిర్తి, రెంటాల, బెల్లంకొండ రామదాసు, ఏల్చూరి సుబ్రమణ్యం వీళ్ళు మూల స్తంభాలయితే ఆ మండపానికి ధ్వజస్తంభం అంతటివాడు అనిసెట్టి.

''వచ్చాను వచ్చాను వ్యాస సంతతివాడ్ని'' అంటూ అగ్ని వీణ మీటుకుంటూ సాహితీ లోకానికి ఆగమించారు. అంత వరకూ భావకవిత్వం తాగి మత్తెక్కిన నిద్రాణ కవుల్ని మేల్కొలిపి అభ్యుదయ మార్గాల వైపు నడిపించారు.

నాటి కాశ్మీరు స్వేచ్ఛా పోరాటం మహోద్యమంగా సాగుతున్న తరుణంలో అనిసెట్టి ఈ ప్రజా ఉద్యమాన్ని తన కవిత్వ నేపథ్యంగా స్వీకరించారు. ''నవభారతి'' అన్న శీర్షికతో ఆనాటి కాశ్మీరు ప్రజల దుర్భర బానిసత్వపు జీవితాన్ని కళ్లకు కట్టినట్టు అభివర్ణించారు. ప్రభువుల నిరంకుశత్వాన్ని ఎదిరించడం, పీడిత హృదయం ఐక్యతను ప్రతిబింబించడం తన కావ్యంలో వస్తువు సంవిధానాలుగా ఆవిష్కరించారు. తెలుగు సాహిత్య చరిత్రలో ప్రజాపోరాట ఇతివృత్తంతో రచించబడిన ప్రబోధాత్మక కావ్యం, ఇలాంటిది వేరొకటి రాలేదనడం అతిశయోక్తి కాదు.

---

శ్రీ విరియాల లక్ష్మీపతి, విశాఖపట్టణం, పొయిట్స్ వర్క్‌షాప్ ( అరుణ్‌వేధి) నిర్వాహకులు.

అనిసెట్టి వెలయించిన కవితా సంపుటం ''అగ్నివీణ'' లో ఈ దీర్ఘ కవిత చోటు చేసుకోకపోవడం నాటి సాహిత్యాభిలాషులు చేసుకున్న దురదృష్టం. అయితే 1947 సం॥ మే నెల 'ఆంధ్ర శిల్పి'లో అచ్చయి ''నవభారతి'' అన్న శీర్షికతో ఈ కవిత వెలుగు చూసింది. సమకాలీన కవుల్ని ఆశ్చర్య పరచింది.

అందుకే నా ఈ వ్యాసాన్ని ''నవభారత ఆంధ్రశిల్పి అనిసెట్టి'' అని నామకరణం చేసి రసజ్ఞుల ముందుంచుతున్నాను.

అనిసెట్టి నవభారతి కాశ్మీరు కావ్యం 200ల పంక్తులు గలది. కావ్యం అంతా మాత్రాచ్ఛందస్సులోనే నడుస్తుంది. చదువుకోడానికి ఇది ముక్తఛ్ఛందగా అవుపించినా కావ్యం అంతా ఒక శ్రుతిలో ఒక లయలో నడుస్తుంది. పాఠకుల్ని-పాఠకుల మనోంతరాళాల్ని ఒక రెజిమెంటేషన్లో నడిపించేలా చేస్తుంది. ఒక సమగ్ర కావ్యానికి కావలసిన అన్ని కావ్య లక్షణాలు ఇందులో పొందుపరచారు అనిసెట్టి. వ్యంగ్యమూ, హాస్యరసమూ, కరుణ, రౌద్రమూ అన్నీ సమపాళ్లలో సమీకృతం చేసి అందించారు.

ఈ కావ్యారంభంలో అనిసెట్టి ఇలా అంటారు ''ప్రకృతి నిత్యవసంతాన పరవశమౌ నృత్యశాల/ పురుషుడు అనంతుడు అజేయుడు విశ్రమించు పాంథశాల, / స్మిత భారత వదనం కాశ్మీర సీమ గత చరితం ఆనందాశ్రు స్రవంతుల నభిషేకించు హిమాంశుడు.'' / అంటూ కావ్యాన్ని అందంగా ఆరంభించి అలంకరించారు. కావ్యం పూర్వ భాగంలో అనిసెట్టి కాశ్మీరు నైసర్గిక వర్ణన చేశారు. అనునిత్యం ప్రకృతి ప్రతి ఋతువులోనూ అక్కడ అందాలు చిందిస్తునే వుంటుంది..... అందుకే అది ఒక నృత్యశాల. ప్రకృతి అక్కడ నాట్యం చేస్తుంది. వసంత శోభలతో పరవశించి అందాలు అందిస్తుంది. మానవుడు అజేయుడు. ప్రతి మానవుడూ ప్రతి యుగంలోను కాశ్మీరు దర్శన చేస్తాడు. అక్కడ విశ్రమించడానికై వస్తాడు. సేదతీర్చుకుంటాడు. అక్కడ ప్రకృతికి మానవుడికీ విడదీయరాని సంబంధం ఏర్పడి వుంది.... అనే నైసర్గిక కవితా భావాన్ని కవి కావ్యంలో పొందుపరిచాడు. ఈ సౌందర్యాన్ని ఆస్వాదించలేని స్వార్థ పరులయిన ముష్కరులు ఈ బంధాన్ని విడదీయడానికి తీవ్రతరం చేయ ప్రయత్నించారు. అప్పుడు ఆ ప్రకృతి తన అనుజనుల కోసం పరితపిస్తోంది అన్నదే ఈ వాక్యాల తాత్పర్యం కవి ఆంతర్యం. అందుకే కవి ఇలా అంటాడు....

''ఆనందాశ్రు స్రవంతులు నభిషేకించు హిమాంశుడు / ఛాయా హస్తములు సాచి సాగిలపడు హిమవంతుడు''.... అని. ఆ ప్రదేశంలో హిమాంశుడు ఆనంద పారవశ్యం చెందుతూ తన ఆనంద భాష్పాలతో కాశ్మీరు సీమల్ని అలంకరణ చేస్తాడు. హిమవత్పర్వత ప్రాంతాలలో ఆ మంచు సానువుల్లో అతడు ఛాయా హస్తములు సాచి సాగిలపడి హాయిగా సేద తీర్చుకుంటాడు అని అక్కడి పర్వత పంక్తుల్ని కవితా పంక్తులుగా అక్షర బద్ధం చేస్తాడు కవి.

అయితే అదంతా గత చరిత్ర. అంతటి కాశ్మీరు సుందర స్వప్న జీవితం చెదిరి పోయింది. చితికిపోయింది. సామ్రాజ్య వాదపు ఇనుప కోరల్లో నాటి కాశ్మీరు దేశ ప్రజలంతా బలిపశువులుగా మారిపోయారు. అందుకే అనిసెట్టి తన రచనలో ''నాటి చిత్ర స్వప్నం ఏనాడో చితికిపోయింది / నేటి ప్రకృతి వధ్యశాల / నేటి నరులు బలి పశువులు శవాలు కావాలంటే వాయువు నమ్మే దారలే / నేల నీరు నింగినాదే అన్నాడు రాజు / అని సామ్రాజ్య వాదాన్ని ప్రదర్శించే నిరంకుశత్వాన్ని కవి తీవ్రంగా నిరసించాడు.

''నేలంతా గిరిగీసి నిర్దయగా చీల్చారు గాని / నిరవధిక ప్రజా సముద్ర మెవరు బంధించగలరు'' అంటూ ప్రజా ఉద్యమ ఐకమత్యాన్ని స్పష్టంగా కీర్తిస్తాడు.... విముక్తి కోసం, స్వేచ్ఛావాయువుల కోసం పరితపించే జనావళికి అండగా నిలుచుంటాడు కవి.

నాటి కాశ్మీరు పాలకుడు నిరంకుశుడు. అతని ఆజ్ఞాపనలో గల సైనికులు ప్రజల్ని పీడించే రాక్షసమూక. ఇంటికి వంటికి మంటికి అన్నింటికీ పన్నులు వేసి ప్రజల్ని పీడించుకు తినేవారు. భూమాత ఆర్తారావం చేసింది. అలాంటి తరుణంలో ప్రజలు బలం పుంజుకున్నారు సామ్రాజ్యవాదాన్ని ఎదిరించారు.

అందుకే అనిసెట్టి తన కావ్యంలో ''ఆపండిక ఆపండి / మా బ్రతుకులు పావులుగా / మీరాడిన చదరంగం / ఆపండిక ఆపండి'' అంటాడు. ప్రజల ఐక్య కంఠాన్ని అక్షర బద్ధం చేసి పాఠకులకు ఉద్యమ స్ఫూర్తిని కలిగించారు అనిసెట్టి.

''చిత్రవధలో చితికిన మా సిల్కు ఫ్యాక్టరీ వర్కర్ / పచ్చని భూములపై నులివెచ్చని నెత్తురులో ధ్వనిక / తెలుపు నలుపు గీతలతో గెలిచిందే జాతి? చెప్పు!'' / అంటూ కార్మికుల్ని కూడా ఈ ఉద్యమంలో మమేకం కావడానికి ఒక అంతర్జాతీయతా పిలుపుని ఎలుగెత్తి చాటారు అనిసెట్టి.

''రణ తోరణమై కన్నులు / రాజీ రగులుతున్నాయి / రణ శంఖాలీ వదనాల్ / రథచక్రాలీ పాదాల్ / రణ కవచాలీ వక్షాల్ / అరుణ పతాకాలీ దేహాల్ / కదిలి కదిలి గతం వదిలి / కవిసిరి ముందుకు ముందుకు'' అంటూ అనిసెట్టి ప్రజలందరినీ లయబద్ధంగా నిరంకుశత్వాన్ని ఎదిరించే శక్తిగా ముందుకు నడవమని ప్రేరేపిస్తారు. ఈ నడక లక్ష్యం చేరేవరకూ నడవాలి. విజయం సాధించే వరకూ అవిశ్రాంత పోరాటం సాగించాలి. ఆ తర్వాత అంతా శాంతే అన్న ఆశని కూడా అందించాడు. ''బుద్ధుని చిరుస్వప్నంకై / జీసెస్ స్వర్గం కోసం / నరజాతి ప్రగతికోసం నా కోసం / ప్రళయ రుద్ర త్రినేత్రమై / మతప్రవక్త ఖడ్గంలా / చావు బ్రతుకులధిగమించి / సాగే నర చరిత్రలా / నడవండి నడవండి'' / అని పీడిత జనులందరినీ సమీకృతం చేసి నడవండని ఆజ్ఞాపిస్తాడు.

అలనాటి గౌతమబుద్ధుని చిరు స్వప్నం మానవజాతి శాంతిమయ సహజీవనం చేయడం. కారుణ్యమూర్తి జీసెస్ ఆశించినది భూతల స్వర్గం. వీటిని ఆశిస్తూ మానవజాతి జీవన ప్రగతి కోసం ముందుకు సాగిపోవాలి, ఐక్యగీతం ఆలపించాలి అని ఆకాంక్షిస్తాడు కవి.

ఓం శాంతిః శాంతిః శాంతిః అంటూ శాంతి మంత్రం కావ్యాంతంలో అందించి కావ్యానికి ప్రశాంత మయమైన ఆశావాదాన్ని గానం చేసి కావ్యానికి సార్వత్రికమైన ఓజస్సులందించాడు అనిసెట్టి.

ఈ ఐక్యగీతం భారతదేశం నవభారతావనిగా మారే వరకూ నవ్యతను అందిస్తూనే వుంటుంది. కాశ్మీరులో ప్రశాంతమయ జీవనం ప్రజలు అందుకొనే వరకూ ఈ కావ్యం కొత్త ఊపిరి లందిస్తుంది. కవి ఋషి అనిసెట్టి, అసలయిన ఋషి రావణ కాష్ఠంలా రగులుతున్న కాశ్మీరు కల్లోల జీవితాన్ని గ్రంథస్థం చేసి జాతికి అందించాడు. భారతీయులందరూ అప్పుడూ ఎప్పుడూ కాశ్మీరును రక్షించుకోవడంలో ఏకోన్ముఖం కావాలని ఆకాంక్షించాడు అనిసెట్టి. అచ్చమైన భారతీయ కవి క్రాంతదర్శి, అజరామర కాంతి పుంజమం అయిన తన అభ్యుదయ హృదయాన్ని అనిసెట్టి 'నిదుర పోరా తమ్ముడా' అని తనకు తానే ఏకాంతంగా జోలపాడుకొని 27-12-79 న శాశ్వత నిద్రలోకి జారిపోయాడు.

(ఆకాశవాణి (విశాఖ) సౌజన్యంతో)

# చరిత్ర - దర్శనం

**- శివలింగం**

భారత దేశానికి ఆర్యులు రావడం ఆరంభమైనప్పుడు రెండు తెగల వారిని కనుగొన్నారు. దాసులు - దస్యులు, నిషాదులు. ఇరానియన్లు దాస పదాన్ని దాహ అంటారు. దస్యుని దహ్యు అంటారు. దహ్యు అంటే దేశమని అర్థం, కొత్త దేశంలోకి వచ్చినట్టుగా భావించలేదు. దేశాలకు సరిహద్దులు లేవు. స్థానికులు, సంచార జాతులు అన్న భేదమే. హరప్పా నాగరికతను సృష్టించిన వారు దస్యులు లేక ద్రావిడులు. తరవాత ఆర్యులు గుంపులు గుంపులుగా వాయవ్య భారతంలోకి ప్రవేశించారు. నాగరికంగా అభివృద్ధి చెందిన నగరాలను ధ్వంసం చేశారు. పురాలను ధ్వంసం చేశాడు గనుక ఇంద్రుడు పురందరుడు. శివుడు పురద్విస్, పురమథిత్స, విష్ణువు పురారి అయ్యాడు. ఆర్య, ద్రావిడుల మధ్య జాతి పరంగా గాని, నాగరికత విషయంలో గాని వేరు చేసే రేఖ చాలా సున్నితంగానే వుంది. బెలూచిస్తాన్ లోని బ్రాహుయిలకు ద్రావిడులకు భౌతికంగా భేదాలున్నా భాష ద్రావిడమే. భాష ఒకటే అయినా రక్తం ఒకటి కాదన్నారు. తమిళం, మళయాళం, కన్నడం, తెలుగు లిపి వున్న భాషలు. తుడ, కోట, గోండు, కు- లిపిలేని భాషలు ద్రావిడ భాషలుగా గుర్తించారు. ఆర్య సంస్కృతి, ద్రావిడ సంస్కృతి కలిసిపోయాయి, విడదీసి చూపడం అసాధ్యం. ద్రావిడుల సాన్నిహిత్యం వల్ల ఆర్యుల మతం, ఆలోచనలు, విశ్వాసాలు సంపద్వంతం కావడానికి తోడ్పడింది. భౌతిక నాగరికతాభివృద్ధిలో ఆర్యులను అధిగమించారు ద్రావిడులు. భారతీయ నాగరికత బృహన్నిర్మాణాలలో ఆర్యులకు భాగస్వాములుగా ద్రావిడులున్నారు.

పురాతత్వవేత్తలు, మానవ శాస్త్రవేత్తలు ప్రాచీన నాగరికతలుగా గుర్తించినది మెహర్‌గర్ బెలూచిస్తాన్ 8000 - 2500 బి.సి, **Cater Hoyuk** (సెంట్రల్ అనటోలియా (7200 - 6100 బి.సి), **Dnieper - Donets** నల్ల సముద్ర ప్రాంతం (5000 - 3400 బి.సి), పిట్‌కూంబ్ వేర్ (బాల్టిక్ నుండి యుక్రేన్ (5000 - 3000 బి.సి).

భారత దేశంలో సింధు నాగరికత, హరప్పా నాగరికత మొదటిది చివరిది. మొహంజొదారో తవ్వకాలు 1922-23లో బయల్పడ్డాయి. అంతకుముందే పి.సి. రాయ్ తన హిందూ రసాయనిక శాస్త్ర చరిత్రలో బెలూచిస్థాన్‌లో బ్రాంజ్ ఏజ్ సివిలైజేషన్ విలసిల్లినట్టు గుర్తించాడు. లిపి తెలియక పోవడం వల్ల ఆర్యులదా, ద్రావిడులదా అనేది స్పష్టం గాకపోయినా ద్రావిడులదే అన్నారు. ద్రావిడ భాష బ్రాహుయి వాయవ్య సింధులో యిప్పటికీ వుంది. శతపథ బ్రాహ్మణంలో మ్లేచ్ఛ పదం వేద భాషేతరుల్ని సూచించేది. బౌద్ధాయన ధర్మ సూత్రంలో ఆర్యావర్తానికి అవతల వున్న దేశంలో చాతుర్వర్ణ వ్యవస్థ తెలియదని అది మ్లేచ్ఛదేశమని పేర్కొనబడింది. మనువు (2.23-24) శూద్రులు తప్ప తదితరులు మ్లేచ్ఛ దేశంలో నివసించరన్నాడు. మేధాతిథి (10వ శతాబ్దం) వివరిస్తూ ఆర్యులు ఎక్కడకు వెళ్ళకుండా

---

శ్రీ శివలింగం, చల్లపల్లికి చెందిన ప్రసిద్ధ చింతనాశీలి

ఉండటం వల్ల ఆర్యావర్తం అని పిలవబడింది. మ్లేచ్ఛులు ఎక్కువ కాలం నివసించలేదు. క్షత్రియరాజు మ్లేచ్ఛదేశాన్ని జయిస్తే చాతుర్వర్ణ్యాన్ని స్థాపించాలి. చండాలుర స్థానాన్ని మ్లేచ్ఛులకివ్వాలి. అప్పుడు వేద యజ్ఞాలకు అర్హత కలుగుతుంది. అప్పుడు అది ఆర్యావర్తమవుతుందని చెప్పాడు. ఈ వివరణ వల్లనే మ్లేచ్ఛుడు అంటే శూద్రుడని, అంటరాని వాడని ప్రచారంలోకి వచ్చి వుంటుంది, అసలు అర్థం మరుగున పడిపోయింది. తులనాత్మక భాషా శాస్త్రవేత్తలు మ్లేచ్ఛపదానికి సమానంగా అక్కాడియన్ పదం మెలుహ. ఆర్యులు భారతదేశానికి ఇరాన్ నుండి వచ్చి వుండవచ్చు. ఆస్ట్రిక్ పదాలను ఎరువు తెచ్చుకున్నారు. బార్లీ - యవ - సంస్కృతం, జియ - గ్రీక్, బెరె - పాత ఇంగ్లీషు, బారిజెయిన్స్ - గోధి . వీట్ - గోధుమ సంస్కృతం (తెలుపు), గందుమ - ఇరానియన్, బ్వెయిటి - ప్రాచీన నార్డిక్, వీటి - ప్రాచీనాంగ్లం, వెజ్జి - జర్మన్, ఇండోయూరోపియన్ పదాలన్నిటిలో తెలుపు పదం వుంది.

ధాన్యానికి వ్రీహి, బిరింజ్, పర్షియన్, బ్రిజ-గ్రీకు, అరిచి అర్కి, అర్జి ద్రవిడ పదాలు. మొహంజొదారొ, హరప్పా, లోథల్, కలిబంగన్ నాగరికత నిర్మాతల భాష ద్రావిడమని రూఢిగా చెప్పడం కష్టం. తమిళం, ద్రవిడ పదాల పుట్టుక తూర్పు మెడిటేరియన్ అంటున్నారు. ప్రాచీన పదం ద్రమిల - ద్రమిజ, ఆసియామైనర్‌లోని లిసియన్లు త్రిమ్మిలి అని పిలుచుకొన్నారు.

క్రీస్తు పూర్వం నాల్గవ శతాబ్దంలో భారత దేశంలోని గ్రీకులు దక్షిణ సింధులో అరబితయి తెగను గుర్తించారు. పండితులు ద్రావిడ భాష మాట్లాడేవారని పేర్కొన్నారు. తెలుగువారు తమిళుల్ని అరవలంటారు, అ- రవ ధ్వని లేకపోవడం, మాట లేకపోవడం అంటే తెలివితక్కువతనం. ద్రావిడ భాషా సంస్కృతులు ఆర్యుల భాషా సంస్కృతుల మీద ఏ విధంగా ప్రభావితం చేసిందీ పలువురు పండితులు, చరిత్రకారులు కృషి చేశారు, చేస్తున్నారు.

ఋగ్వేదంలోని దశరాజుల యుద్ధంతో ఆర్యుల ఆక్రమణ ఆగిపోయింది. చరిత్రలో యిదొక అపూర్వ సంఘటన. నూతన ఆర్య మతం ఆవిర్భవించింది. అదే హిందూమతం. గ్రామీణ ఆర్యుల, స్థానికుల కలయిక ఫలితంగా కొత్త సంస్కృతి కావాల్సివచ్చింది. ఆర్య ఋషికి స్థానిక స్త్రీకి జన్మించినవాడు ఐతరేయ బ్రాహ్మణ కర్త. వేదాలను సంహితలుగా రూపొందించినవాడు నల్లని వాడైన బాదరాయణుడు. కొన్ని శతాబ్దాల వరకు దక్కను పీఠభూమికి నూతన ఆర్య మతం చేరలేదు. అగస్త్యుడు వింధ్యను దాటిన తరవాత సంస్కృతం, హిందూమతం దక్షిణానికి వచ్చాయంటారు.

గ్రీకు రోము నాగరికతలు విలసిల్లిన కాలంలో యూరపుకు ఉనికిలేదు. గ్రీకు నాగరికత మీద ఇతర నాగరికతల ప్రభావం లేదంటారు ఆంగ్లేయులు. ప్లేటో నుండి ప్లాటినస్ వరకు ప్రవహించిన ఆలోచనా స్రవంతికి, భారతీయ తాత్విక ఆలోచనా స్రవంతికి చాలా పోలికలు కనిపించడంతో వారు చెప్పుకునే పవిత్రతకు భంగం కలిగింది. గ్రీకు నుంచి మనకు గణితం, గాంధార శిల్పకళ వచ్చినవి. వాయవ్య భారతంలో ఇండో గ్రీకు రాజ్యాలు, అలెగ్జాండరు అనంతర కాలంలో, శక, కుషానుల కాలం ప్రథమ శతాబ్దం నుండి తృతీయ శతాబ్దం వరకు ఉత్తర భారతంలో పరిపాలన, వాణిజ్య విషయాలలోనే

సంబంధ బాంధవ్యాలు రాకపోకలు జరిగేవి. అంతే కాదు నలందా విశ్వవిద్యాలయానికి చైనా నుండి ఇతర దేశాల నుండి వచ్చిపోయేవారు. ఇండోనేషియాలోని పాలెంబంగ్ కూడా ప్రసిద్ధ బౌద్ధ కేంద్రం. శ్రీలంక, టిబెట్‌లలో బౌద్ధం వ్యాపించింది. టిబెట్ నుండి తంత్రం భారత దేశానికి వచ్చింది. ఇతర ప్రభావాలేవీ కనపించడంలేదు. అరబిక్ భాష నుండి శాస్త్రం, దర్శనం విషయాలలో భారత దేశంలో ప్రభావాన్ని చూపాయో లేదో, ఇక్కడి నుండి వారు నేర్చుకున్నదీ చరిత్రకారులు స్పష్టంగా తెలియ చేయలేదు. 1200 క్రీ.శ. నుండి ఉత్తర భారతంలో ఇస్లాం ప్రవేశించింది. కళ, మత సంబంధమైన విషయాలలో వారి ప్రభావం కనిపిస్తుంది. అరబిక్, పర్షియన్, సంస్కృత భాషల్లో అటూ ఇటూ అనేక గ్రంథాలను వైద్యం, గణితం, ఖగోళశాస్త్రాలు అనువదించారు. ఏడు వేలకు పైనే అనువాద గ్రంథాలు కనిపిస్తున్నాయి. దర్శన శాస్త్రాల ప్రభావం గురించి చెప్పలేదు తత్వశాస్త్ర చరిత్రకారులు.

భారత దేశంలోకి తురుష్కులు, ఆఫ్ఘనులు, మొగలులు వచ్చారు, పరిపాలించారు (1200 - 1700 క్రీ.శ). భారత దేశ సంస్కృతిమీద ప్రభావం చూపలేక పోవచ్చు. సాంస్కృతిక రూపాలకు, నాగరికతకు బేదం వుంది. భారత - మొగల్ నాగరికత (1550 - 1700 క్రీ.శ) మాత్రం వాస్తు, చిత్రకళ, సంగీతం, కవిత్వం, ఆహారం, దుస్తులు మొదలైన వాటిలో నవీన సంకేతాల రూపంలో కనిపించాయి.

హరూన్, మామూన్ ఖలీఫాల ఆస్థాన అనువాదకుల్లో సంస్కృత పండితులున్నారు. సంస్కృత భాషలోని వైద్యశాస్త్ర గ్రంథాలను, జ్యోతి శ్శాస్త్ర గ్రంథాలను అరబ్బీ భాషలోకి అనువదించడంలో వీరు బాగా తోడ్పడ్డారు అని సాంకృత్యాయన్ పేర్కొన్నాడు. అలాగే ఒకటవ శతాబ్దం నుండి ఏడవ శతాబ్దం వరకు కొన్ని వేల గ్రంథాలు చైనా భాషలోకి బౌద్ధ గ్రంథాలను అనువదించారు.

భారతీయ తత్వశాస్త్రాన్ని క్రైస్తవ మతం ఏ విధంగా ప్రభావితం చేసిందీ లేదు. క్రైస్తవం ప్రవేశించి చాలా కాలమయింది. 7వ శతాబ్దంలో సిరియన్ చర్చి ప్రారంభించబడింది.

ముస్లిముల, క్రైస్తవుల దర్శనం గురించి కె. యస్. మూర్తి గారు ఇండియన్ పిలాసఫి సిన్స్ 1498 గ్రంథంలో కొంతవరకు తెలియచేశారు. తత్వశాస్త్ర చరిత్ర కారులు సమగ్రంగా తెలపవలసిన అవసరం వుంది.

చారిత్రకంగా పరిశీలిస్తే ఆర్యులైనా, ద్రావిడులైనా ఎవరికివారు అగ్రవర్ణులని విర్రవీగడం వెర్రితనం. ఉత్తర భారత చరిత్ర కారులు దక్షిణ దేశం గురించి ద్రావిడుల గురించి తెలియచేయరనే ఆరోపణ. ప్రాచీన కాలంలోనే రెండు జాతులూ కలిసి పోయాయి. క్రీ.శ. ప్రథమ శతాబ్దం నుండి సాంస్కృతిక సమైక్యతకు సంస్కృత భాష, హిందూ సామాజిక సిద్ధాంతం తోడ్పడ్డాయి. భారతదేశం ఏకంగా వుండటానికి కృషి జరిగింది. హిందూ మతానికి ఆధారభూతం గృహ్య సూత్రాలు. క్రీ.శ. అయిదవ

శతాబ్దానికి హిందూ సంస్కృతి దేశమంతా వ్యాపించింది. దేశమంతా వ్యాపించిన బౌద్ధాన్ని కూడా హిందూ మతంలో కలుపుకుని బుద్ధుణ్ణి అవతారంగా చేర్చుకున్నారు.

తత్వశాస్త్రాన్ని ఉదాహరణలతో బోధించటమే చరిత్ర. వ్యక్తికి వున్న దృక్పధాన్ని బట్టి చరిత్రను వ్యాఖ్యానించడం జరుగుతూ వుంది. భౌతికం, మతం - రెండు దృక్పధాలూ సరియైన అవగాహనకు అవరోధాలే. పరికల్పితం వలన ఒక దానిమీద అభిమానం మరొకదానిమీద ద్వేషం కలుగుతున్నాయి. ద్వేషానికి కారణం అహం, గర్వం అన్నాడు బుద్ధుడు. నిస్సంగ బుద్ధి గల వారే చరిత్రను తాత్వికంగా రాయగలుగుతారు. వాస్తవిక చరిత్రను పునర్నిర్మాణానికి పురాణాలే మూలమన్నారు. ఇతి-హ- ఆస నిజంగా జరిగింది చెప్పేది. కౌటిల్యుడు అర్థశాస్త్రంలో 'ఇతిహాసములో పురాణము, ఇతివృత్తం, ఆఖ్యాయిక, ఉదాహరణ ధర్మశాస్త్రం, అర్థశాస్త్రం చేరివున్నాయి' అన్నాడు. ఇతిహాసాన్ని ఇంతటి విశాలార్థంలో వాడిన వారెవ్వరూ లేరు. ఇతిహాసంలో వాస్తవిక వాదం, నిర్మాణ వాదం రెండూ కలిసే వున్నాయి. ప్రాచీనుల ఆలోచన, సాహిత్య సృష్టి వారిదే. మనం పునర్నిర్మించుకుంటున్నాం. వారు పేర్కొన్న చారిత్రక అంశాలు నేటి కాలంలో కొన్ని తిరస్కరించి వుండవచ్చు, మరికొన్ని కాలగర్భంలో కలిసి వుండవచ్చు. అయినా వాటి నన్నిటిని పరిగణనలోకి తీసుకుంటాడు చరిత్రకారుడు. ఆధునికత, వైజ్ఞానిక దృక్పధం పేరిట చరిత్రకారుడు ప్రాచీన వాస్తవికతను తిరస్కరించరాదు. పురాణాలు అహేతుకంగా గోచరిస్తాయి. మహాభారతానికి ముందు వ్యాసుడు పురాణాలు సంకలనం చేసినట్లు సంప్రదాయం చెపుతుంది. అధర్వవేదం, శతపధ, గోపధ బ్రాహ్మణాలు, తైత్తరీయ అరణ్యక, ఛాందోగ్య బృహదారణ్యకాలు పురాణం గురించి పేర్కొన్నాయి. అశ్వలాయన, గృహ్య సూత్రాలు ఆపస్తంబ, గౌతమ ధర్మ శాస్త్రాలు, మహాభారతం, మను సంహితలు కూడా పురాణాన్ని పేర్కొన్నాయి. వైదిక సాహిత్యంలో ఇతిహాస, పురాణాలు ఒకటి గానే కనిపిస్తాయి. పురాణాన్ని పంచమ వేదంగా ఛాందోగ్యోపనిషత్తు కాని శంకరుడు ప్రామాణికంగా అంగీకరించలేదు, గౌణమన్నాడు.

భౌగోళికంగా, చారిత్రకంగా పురాణాలు సుసంపన్నాలు. అగ్నిపురాణం ఒక విజ్ఞాన సర్వస్వం. దేవాలయాల నిర్మాణం, ప్రతిమలు తయారు చేసే విధానం, వైద్యం, వాస్తు, అలంకారం, నాట్యం, వ్యాకరణం మున్నగు విషయాలు పేర్కొనబడి వున్నాయి. బెంగాలు, అస్సాంలలో కాళికా పురాణం, కాశ్మీరంలో నీలమటపురాణం, నేపాల్‌లో స్వయంభూ పురాణం, ఉత్కళంలో ఏకాంబర పురాణం వ్యాప్తిలో వున్నాయి. బౌద్ధ, జైన పురాణాలూ వున్నాయి. పురాణాల చారిత్రక ప్రాధాన్యతను కోశాంబి, మజుందార్‌లు సందేహించారు. జాతక కథల్ని గురించి చెపుతూ శాతవాహనుల వాణిజ్య ప్రభావం బ్రాహ్మణ పురాణాల మీద వుందని అన్నాడు మజుందార్.

చరిత్రకారుడు కుల, మత, జాత్యభిమానాలకు, భౌతిక, ఆధ్యాత్మిక వాదాలకు అతీతంగా నిష్పాక్షికమైన చారిత్రక తీర్పు యివ్వగలగాలి. ఆ తీర్పు గాని, వివరణ గాని వ్యక్తి నిష్ఠం కాదు వస్తు నిష్ఠంగా వుండాలి. సమగ్ర దృక్పధంతో తత్వశాస్త్ర చరిత్ర రావలసిన అవసరం వుంది. ఆయా కాలాలలో ఇతర దేశాల ఆలోచనా ప్రభావం మన దార్శనికుల మీద ఎంత వరకు వున్నదీ తెలియచేయాలి.

# మహాభారతమూ - రామాయణమూ

మూలం : డా॥ ఇరావతీ కర్వే　　　　అనువాదం : డా॥ పెదపాటి నాగేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

## అరణ్య కాండ

తన జీవితంలో రాముడు నాలుగు సార్లు గంగను దాటాడు. 1. విశ్వామిత్రునితో యజ్ఞ రక్షణకు వెళ్లినప్పుడు. 2. వామనాశ్రమానికి ఉత్తరంగా జనకుని యజ్ఞానికి వెళ్లినప్పుడు 3. కైక తన్ను వనవాసానికంపినప్పుడు. 4. లంక నుండి సీతను తిరిగి తెచ్చేటప్పుడూను. ఈ రెండు వనవాసాల ప్రయాణాలు పోల్చ తగినవే. మొదటిది గంగను దాటి సరయూ సంగమానికి తూర్పుగా - ఇప్పటి బీహార్ ప్రాంతం నుండి వెళ్లాడు. అక్కడ మంద్, కాషష్ అనే రెండు మంచి రాజ్యాలుండేవి. వాటిని తాటకి అనే రాక్షసి నాశనం చేసింది. ఆపై అక్కడ అరణ్యం అయింది. కొంతనడిచి వారుణాశ్రమం చేరారు. అక్కడే విశ్వామిత్రుని యజ్ఞం సాగవలసి ఉండింది. రాక్షసుల బారి నుండి యజ్ఞాన్ని రామలక్ష్మణులు రక్షణ చేశారు. తర్వాత కొంతకాలానిక జనకుని యజ్ఞంవచ్చింది విశ్వామిత్రాది ఋషులను పిలవగా రామలక్ష్మణులు మిథిలా నగరానికి బయలు దేరినప్పుడు గంగకు దక్షిణాన ఉన్న గిరివ్రజ పురాన్ని విశ్వామిత్రుడు చూపిస్తాడు. ఆవూరి ప్రక్కనే 'నమాగధీ ' అనే నది ప్రవహిస్తుంది. మహా భారతంలో మగధ రాజధాని జరాసంధుని గిరివ్రజ మిదే. అంటే వీరు మగధలో ప్రవేశించారు. ఒక రాత్రి శోణ (గంగకుపనది)ను దాటి తీరాన నిద్రించారు. మర్నాడు విశాలా నగరం చేరారు. ఇదే గౌతమ బుద్ధుని కాలం నాటి వైశాలి. ఇప్పటి ముజిఫర్‌పూర్ దగ్గరి పాత వైశాలి అయి ఉండవచ్చు. అక్కడ నుండి మిధిలానగరం ఉపవనం ప్రవేశించారు. అక్కడ అహల్యా శాపవిమోచనం చేశారు. మిథిలనుండి తిరిగి వచ్చేటప్పుడు గంగను దాటలే. మూడుచోట్ల విశ్రమించి జనకుని దూతలు అయోధ్యకు వార్త తెచ్చినట్లుంది.

ఇక రెండో సారి గంగ దాటింది అడవికి వెళ్ళేటప్పుడు పడమటి నుండి సరయూను దాటి ఘోగ్రా తీరం నుండి తమసా నదిని దాటాడు. కొంత దక్షిణానికి నడవగానే విశాలమైనగంగానది కనిపించింది. ఓ మహా వృక్షం క్రింద రాత్రంతా కూర్చున్నారు. రెండో రోజు ప్రయాగలో గంగాయమునల సంగమంలో (నేడు అలహాబాద్) భారద్వాజాశ్రమం చేరుకున్నారు. 10 మైళ్ళ దూరంలో చిత్రకూటం ఇక్కడకి కనిపిస్తుంది. దారిలో కాళింది, అంశుమతీ అనే నదుల్ని చూచారు. రాముని చిత్రకూట నివాసం అయోధ్యా ప్రజలకు తెలుసుగాబట్టి వారెప్పుడైనా రావచ్చు - మునులకిది ఆటంకకారిగదా! కనుక ఇది జరగకుండా ఉండాలంటే ఇక్కడ ఉండ కూడదని దండకారణ్యం వేపు సాగాడు. అక్కడ రెండు దారులున్నై. ఒకటి ఋషులు వాడేది, రెండోది మహారాణ్యంవైపు వెళ్లేది అలా వెళ్లగా ఒక ఆశ్రమమండలి కనిపించింది. అక్కడో రోజుండి మర్నాడు వనానికి బయలుదేరాడు. మార్గంలో విరాగుడనే రాక్షసుడ్ని చంపి, $1^1/_2$ మైళ్ల దూరంలో ఉన్న శరభంగాశ్రమంచేరాడు. సత్వా దూరమధ్వానాం (3.6.2.) అట నుండి వెళ్లి సుతీక్ష్ణాశ్రమానికి వెళ్ళాడు. మర్నాడు 'పంచాప్సరో' సరోవరం దాటి దండకారణ్యంలో ఉన్న మునుల ఆశ్రమాలకు వెళ్లాడు. ఒక్కో ఋషిదగ్గరఅతిథిగా ఉంటూ రాముడు 10సంవత్సరాలు గడిపాడు. చివరికి సుతీక్ష్ణా శ్రమానికి చేరుకున్నాడు. అక్కడ నుండి ఆగస్త్య సోదరుని ఆశ్రమం

డా॥ పెదపాటి నాగేశ్వరరావు, హైదరాబాదు, ఇరావతీ కర్వే నిర్దేశకత్వంలో సోషియాలజీలో పరిశోధన చేశారు. ఎండోమెంట్ డిపార్టుమెంట్‌లో పనిచేసి రిటైర్ అయినారు.

ఉంది. అక్కడికి రెండు యోజనాల్లో పంచవటి ఉంది. అక్కడే రాముడు ఆశ్రమం కట్టుకొని నివసింపసాగాడు.

అక్కడికి దగ్గర్లోనే జనస్థానం ఉంది. సీత కనిపించక పోయేసరికి అలావెళ్లి వెతికాడు, దారిలో మరణాసన్నుడైన జటాయువుతో మాట్లాడి అతని అంత్యక్రియలు చేసి కొంత దూరం పశ్చిమానికి నడిచి మరల దక్షిణానికి మళ్లారు. మూడు క్రోసుల్లో క్రౌంచారణ్యం చేరారు. అక్కడే కబంధుడ్ని చంపింది. పడమరగా బాగా దూరంనడిచాక పంపాసరోవరం వస్తుంది. దానికి పడమటగా శబరీ ఆశ్రమమూ మాతంగాశ్రమమూ ఉంటాయి - ఆ తర్వాత ఋష్యమూక పర్వతం కనిపిస్తుంది. అక్కడ సుగ్రీవునితో చెలిమి చేయి అని కబంధుడు చెప్పాడు.

ఋష్యమూకం నుండి వానరులు, తర్వాత వారి సైన్యమూ, రాముడూ ఎలా లంకకు వెళ్లాయో రామాయణంలో యిచ్చారు. దానిని విచారించడానికి ముందు రాముడు సీతాపహరణానికి పంచవటి ఏ మార్గాన వచ్చాడో చూద్దాం!

రావణుని చెల్లెలు శూర్పణఖ. ఆమె ముక్కు చెవులు కోసిన తార్వత జనస్థానంలో ఉన్న తన సోదరులు ఖరదూషణుల వద్దకు పోయి రామునిపై ప్రతీకారం చేయమని కోరుతుంది. ఖరదూషణులు చచ్చిన తర్వాత శూర్పణఖ లంకకు పోయి రావణున్ని బాగా తిట్టింది. నీవేం రాజువు ( అధ్యాయం 13) నాదశ ఏమైందో చూచావా జనస్థానంలో ఉన్న సోదరులంతా చచ్చారు. నీకూ ఆదశ రాగూడదని చెపుతున్నా వినూ ! అంది. అదివిని క్రుద్ధుడై రావణుడు తన అశ్వశాలకు వెళ్లి సూతుల్ని రథం తయారు చేయమనిచెప్పగా వాళ్లు కంచరగాడిదలు పూన్చిన రథాన్ని తెచ్చారు. దానిపై కూర్చుండి బయలు దేరాడు.

రావణుడు రథమెక్కి సముద్రం దాటి పెద్ద పెద్ద భవనాలు చూసిన వర్ణన ఉంది. రావణుడు రథంమీద కూర్చోనే మారీచాశ్రమానికి పోయాడు. రథంతోనే సముద్రం దాటింది మారీచాశ్రమం ఎక్కడుంది సముద్రం దాటి ఏతీరానికి వచ్చాడు? ఇది మహాభారతం చెప్పిందేనా. ఆదిపర్వం 25 -26 అధ్యాయాల్లో గరుత్మంతుడు ఒక పెద్ద చెట్టు కొమ్మని విరిచి దాన్ని ఎక్కడ వేయాలి అని తండ్రి కశ్యపుడ్ని అడిగాడు. బ్రాహ్మణులు లేని చోట వేయమన్నాడు. దాన్ని అలాగేవేశాడు ఐతే అది ఎక్కడ? తప్పక ఉత్తర దేశమే అవ్వాలి. ఆ చోటు నుండి గరుత్మంతుడు ఓ గంతువేసి స్వర్గానికి వెళ్లి అమృతభాండం తెచ్చాడట. రామాయణ గ్రంథంలో - గరుత్మంతుడు ఎక్కడ వృక్షశాఖ వేశాడో అక్కడనుండే వెళ్లాడని ఉంది, కనుక ఇది అదే కావచ్చు. మారీచ - రావణులు రథంలో కూర్చొని జనస్థానానికి వెళ్తూ అనేక నగరాలు, రాష్ట్రాలు చూశారని ఉంది (3.40.8) అది నిజమని పించటంలే. మరీచాశ్రమం నుండి ఆ రోజే, లేక రెండురోజుల్లో జనస్థానం వెళ్లి ఉంటారు. ఈప్రయాణం అంతా రథంలో కూచోనే చేశారు. అంటే రావణుని లంక జనస్థానానికి ఎంతో దూరం లేదనిపిస్తుంది.

సీతను వెతుకుతు వెతుకుతూ రాముడు పశ్చిమానికి దక్షిణానికి వెళ్లాడు. మధ్యలో ఎన్నో ఆశ్రమాలూ పర్వతాలూ కనిపించాయి. కాని ఎక్కడా అతడు గోదావరి నది దాటిన వర్ణన లేదు. రావణుడు కూడా ఎక్కడా గోదావరిని దాటిన జాడలు లేవు. వానరులు కూడా సీతను వెతకడానికి దక్షిణంగా పోయి వింధ్యారణ్యాల్లో తిరిగారని ఉందికాని గోదావరి ప్రస్తావన ఎక్కడాలేదు. (4.48.15)

వారలా తిరుగుతుండగా ఒకపెద్ద గుహ కనిపించిందని (4.49.7) (మహాబిలం) నెలరోజుల వరకూ దాంట్లోనే తిరిగారు. 'స్వయం ప్రభ' అనే ఆమె వారిని అటనుండి దాటించింది. కళ్లు మూసుకోండి మిమ్మల్ని గుహదాటిస్తానన్నది. గుహ దాటినతర్వాత కళ్లు తెరవండి అన్నది. ఇదో వింధ్య పర్వతం ఇది ప్రస్రవణ శిఖరం, ఇది మహాజల సాగరం అని చూపింది (4.52-12) వానరులు

దిగాలు పడి కూర్చుండగా సంపాతి అనే జటాయువు తమ్ముడు కనిపించాడు. అతడూ వింధ్య ప్రక్కనే సాగరం ఉందంటాడు. సాగరం దాటిన తర్వాత త్రికూట పర్వతంపై లంక అనే రాక్షసుల నగరం ఉందని చెప్తాడు, రావణుడు ఏమారాన వెళ్లిందీ చెప్పాడు. వింధ్య పర్వతం నుండి మహేంద్ర గిరికి వెళ్లే ఇరుకైన త్రోవలో సంపాతి కొడుకు సుపార్శ్వుడు నిలబడి ఉండగా ఒక మహాకాయుడు స్త్రీతో వచ్చి దయచేసి దారివిడువుమని అడగగా సుపార్శ్వుడు ప్రక్కకు జరిగాడు. ఈ దారికే మహేంద్ర ద్వారమని పేరు ఇక్కడ నుండే ఒకనది ప్రవహిస్తూ కొంత దూరంలో ఉన్న సముద్రాన్ని కలుస్తుంది. ఆ పురుషుడే రావణుడు, ఆ స్త్రీయే సీత కావచ్చు అని సుపార్శ్వుడన్నాడు. మహేంద్రగిరి దారి చూపి అట నుండి అదిగో లంక అని చెప్పాడు. ఆగస్త్యాశ్రమం గోదావరి దగ్గర గాక వింధ్య పర్వతాల్లో ఉన్నట్లు మహాభారతంలో ఉంది (3-48-15) Prof. శేజవల్కార్ ఇది బుందేల్ ఖండ్‌లో కాలంజర పర్వతం ప్రక్కన అని వ్రాశాడు.

కిష్కింధా కాండ పరిష్కరించిన ప్రొఫెసర్ మాంకడ్ తన పీఠికలో ఈ మర్గాలన్నీ వివరించాడు. పి. యస్. అయ్యర్ అనే దాక్షిణాత్యుడు. రామాయణ అండ్ లంకా అనే పుస్తకం వ్రాశాడు. దాంట్లో యీ విషయాలన్నీ ఉన్నాయి. ఆయన భారతదేశం పటం తీసి ఈ స్థానాల నన్నింటినీ వెతికి చూపాడు. ఆయన లంక నర్మదా నదికి ఉత్తరంలోనే ఉంది అని తీర్మానించాడు.

పంప వింధ్య పర్వతాల్లో ఉందని బాణుని కాదంబరిలో ఉంది. కాదంబరిలో చిలుక - నేను వింధ్యారణ్యంలో పంపాతీరాన జన్మించాను 'అంటుంది. పురాణాల్లో కిష్కింధ వింధ్యలో ఉన్న దశార్ణ, భోజ, విదేశా, ఇత్యాది నగరాల దగ్గర అని ఉంది ( భారత వర్షం - కరఫేల్‌పుట 48), కల్కిపురాణంలో సింహళద్వీపం రేవా అనే నర్మదానది దగ్గర ఉన్నది అని చెప్పింది. అక్కడ రాజు కన్యలకు - దాని గాలివల్ల రోగాలు వస్తుండేవనీ - అలాగే సింహళద్వీప రాజకన్యల్ని వరించడానికి వచ్చే రాకుమారులు స్త్రీలైపోయేవారనీ, మళ్లీ వాళ్లు నర్మదలో స్నానంచేసి పురుష రూపం పొందేవారనీ ఉంది. కనుక రామాయణం వింధ్య పర్వతాల ప్రాంతంలో నర్మద కుత్తరాన జరిగిందని చెప్పవచ్చు.

ఈ అయ్యరు, మాంకడ్‌లు లంక ఎక్కడుందీ ఇలా వ్రాశారు.

వింధ్య పర్వత శ్రేణిలో కైమూరు - భండర్ అనే రెండు వరసలున్నై. వాటిలో వానరులు సీతను వెతుకడం మొదలు పెట్టారు. కైమూరు శ్రేణి నేటి కటాంగీ అనే ఊరు వరకూ ఉంటాయి. అక్కడే వానరులు సంపాతిని కలిసి ఉండాలి. అక్కడికి $1\frac{1}{2}$ మైళ్ల దూరంలో కటావ్ ( ఖండ్) అనే ప్రదేశం ఉంది. అయ్యర్ అదే మహేంద్రద్వారం అంటాడు. కైర్ అనే నది పడమటి నుండి తూర్పుకు ప్రవహించేటప్పుడు దిబ్బ ఏర్పడింది దాన్నే ఖండ్ అంటారు. ఇక్కడే ఇరుకైన దారిన రావణుడు వెళ్ళింది. 'కటావ్ నుండి తూర్పుకు గుట్ట ఉంది. దాన్ని 'మండర' అంటారు. మహేంద్ర అనే పదానికిది వికృతి. కైమూర శ్రేణిలో 'కండవ' ఉన్నది. దాంట్లో 'హిరణ్' అనే నది కలుస్తుంది. జబల్పూర్ నుండి 18 మైళ్ల దూరంలో ఉత్తరాన 'ఇంద్రాణా' అనే పల్లె నుండి దక్షిణాన హిరణ్ నదిపై సింథిల ద్వీపమనే ఒక పల్లె ఉంది. ఇంద్రాణా చుట్టు ప్రక్కల ఎన్నో దిబ్బలున్నై. పైన చెప్పిన 'మండరా' ఇంధ్రాణా నుండి సుమారు $11\frac{1}{2}$ మైళ్ళలో ఉంది. వర్షాకాలంలో ఇదంతా జలమయంగా ఉంటుంది. అంటే ఇక్కడ 10-11 మైళ్ల వరకూ జలమే కనిపిస్తుంది.

ఈ జలం అంతలోతైంది కాదు. రావణుని రథం దీంట్లోంచి పోయినట్లు సుపార్శ్వుని వర్ణనలో కనిపిస్తుంది. అతడాకాశా మార్గాన వెళ్లాడన్నది అతిశయోక్తి కావ్యమర్యాదకై తర్వాత ఎవరో కల్పించి జొనిపి ఉంటారు. రాముడు వానరసేనతో ఆవలితీరానికి నడిచివెళ్లాడట (6-22-3) నలుడు సేతువు కట్టినా అది లోతులేనిచోట రాళ్లు కొమ్మలు వేసి చేసినాడనీ ఉంది. (6.22.54.67)

పై విషయచర్చకు పనికొచ్చే దానికో ఆధారముంది. కాళిదాసు కాలంలో లంక అంటే ఇప్పటి లంకే, అని అనుకొంటాం? కాళిదాసు రఘువంశం 13వ సర్గలో లంకవర్ణన ఉంది. రాముని విమానం లంకనుండి అయోధ్యకి వెళ్లేటప్పుడు మార్గ వర్ణన ఉంది. అది పరిశోధనీయంగానే ఉంది. మొదటి 16 శ్లోకాలూ సముద్ర వర్ణనే. 2 శ్లోకాల్లో తీరవర్ణన ఉంది. తర్వాత దక్షిణ వర్ణనే లేదు. వెంటనే 22వ శ్లోకంలో జనస్థాన వర్ణన ఉంది. తర్వాత మాల్యవంతము - పంపాతీరమూ - గోదావరి నుండి వచ్చే సారస పక్షులూ - పంచవటీ వర్ణనలూ ఉన్నాయి. తర్వాత సుదీక్ష - శరభంగాశ్రమాలూ, చిత్రకూటమూ, దానిప్రక్కన మందాకిని, తర్వాత అత్రి, ఆశ్రమం, గంగా, యమునా సంగమం సరయూనదీ తర్వాత అయోధ్యా వస్తాయి. మాల్యవంతం గోదావరి ఎంతెంత దూరాన ఉన్నై? రామాయణంలో పంపావర్ణన సీతాపహరణానంతరమే వస్తుంది. అయితే అది గోదావరికి ఉత్తరాన ఉందా దక్షిణాన ఉందా - తెలియదు. డా॥ వి. ఎమ్. కులకర్ణి - బరోడా నుంచి వచ్చే 'జర్నల్ ఆఫ్ ఓరియంటల్ ఇన్స్టిట్యూట్, లో 1959 - 60 మధ్య జైన రామాయణం మీద రెండు వ్యాసాలు ప్రచురించాడు. విమల సూరి అనేకవి 'పఉమచరిత' అనే పేరుతో జైన మహారాష్ట్రీ భాషలో రామాయణం వ్రాశాడు. అది క్రీ.శ.2వ శతాబ్దిది. జైనుల్లో కృష్ణ కథకున్న పవిత్రత రామకథకు లేదు. రామచరిత్ర పై చాలామంది జైనులు వ్రాశారు. దాంట్లో రామ, సీతా, దశరథ. భరతాదులంతా జైనోపాసకులే. విమల సూరి తన గ్రంథం ప్రారంభిస్తూ ఇది తనకు గురుపారంపర్యాన వచ్చినట్లు చెబుతాడు. నా పూర్వ గురువునుండి వచ్చిన నామావలినుండి వ్రాశానంటాడు (నామావలియని తీర్థం ఆయరి యుపరం పరాగియం సర్వ వారచ్చామి పదమచరియంమ.) ఇలా ఈ కథ జైన వాఙ్మయంలో ప్రాకింది - దీన్ని ఉపదేశమాలా కథా అన్నాడు. కులకర్ణి చెప్పిన దాని కన్నా ముందే క్రి.పూ. 3వ.శ.లో రామాయణం వచ్చింది. ఈ రెంటికీ సామ్యాలు చెప్పాడు. ఇట్లా శ్లోకాల్ని కుశలవులు మార్గాల్లో పాడేవారని తెలుస్తుంది. (గ్రంథాల్లో లేని పేర్లు జైన ధర్మప్రచారం కోసం చేర్చబడ్డవని చెప్పవచ్చు. కొన్ని స్థలాల పేర్లూ వాల్మికి రామాయణంతో కలవవు - దానికి సమాధానం తెలియదు.

స్థల వర్ణనలనేకం ఉన్నాయి. ప్రయాగ నుండి బయలుదేరి ఋష్యాశ్రమాలు దాటుతూ రాముడు నర్మాదా నదిని చేరాడు. అలాగే పూర్ణా తాపీ (పయోష్ణీ) గురించి ఉంది. విమల సూరి వ్రాసిన దాంట్లో భారతదేశపు చివరి ఎల్ల దాటి లంకా ద్వీపమున్నదని వ్రాశాడు. జానపద గీతల్లో రాముడు దక్షిణానికెళ్లాడని మాత్రమే ఉంది. విమల సూరి రచన వచ్చేదాకా రాముని ప్రయాణమార్గం అందరికీ తెలియదనే చెప్పాలి. ఈ విమర్శలు/ పరిశోధనలవల్లె తెలిసేదేమంటే రామయణ సంబంధి స్థలాలు కేవలం సరయూనది మొదలు మధ్యప్రదేశ్ వరకేనని. తర్వాతి రచనల్లో ఇప్పటి గోదావరి, లంకల వర్ణనలు చేరాయన వచ్చు. కాళిదాసు వర్ణనతో కిష్కింద అంటే తుంగభద్ర తీరాన ఉన్న హంపీ అని ఉంది. ఎప్పుడో యీసమీకరణ జరిగిందనేది భారతచరిత్ర చూస్తేగాని తెలీదు. కాళిదాసు మేఘదూత ప్రకారం రాముడు నాగపూర్ నుండి దక్షిణ ప్రాంతానికి పోయినట్లు కపడుతుంది. కిష్కింధ కృష్ణకు దక్షిణాన ఉన్నట్లూ రాముడు తూర్పు దిశగా పోకుండా నాసిక్ ద్వారా పోయినట్లూ తర్వాత కాలంలో వ్రాసి ఉంటారు.

ఇప్పుడు తయారైన సంశోధిత రామాయణం 12 వ శతాబ్ది నాటిది. దీంట్లోను కిష్కింధ ఎక్కడిదో తెలియడం లేదు. అది తర్వాత 12వ శతాబ్దం ముందు కాలపుది అనవచ్చు. *(ఇంకా వుంది)*

**F.N. :** భవభూమి ఉత్తర చరిత్రలోను, రామాయణం ఉత్తరకాండలోను రాముడు ఒకసారి దక్షిణానికి వచ్చినట్లు వ్రాయబడింది. మొత్తం ఉత్తరకాండం ప్రక్షిప్తమని నిర్ణయింపబడినందున గంగదాటి దక్షిణానికి వచ్చే ప్రసక్తే ఈ వ్యాసంనుండి పరిహరింప బడింది. (ఇ. కర్వే)



చిత్రం: బ్రూటస్ మరణం, చిత్రకారుడు: టైపొలో

పాలజోడాల్ఫిన్ కోసం వేసిన తన తొలి దినాల ఈ చిత్రంలో తీవ్ర కళవళికలు, గాఢ అంధ గాత్రశీలమూ, అతడు జకొపోకు ఎంత రుణపడి ఉన్నాడో చెప్పక చెబుతున్నది.

MISIMI/మిసిమి RNI Regd.No.45042/90 Telugu Monthly, Hyderabad-500 020. Postal Regd. No.H/SD/191.



**చిత్రం: అమర వీర వనిత - ఆగథ రుషిణి,** చిత్రకారుడు: టైపొలో

గర్భగుడి పీఠం మీద ప్రతిష్ఠించడానికి టైపొలో వేసిన చిత్రాలలో మనసు అత్యంతంగా కదిలించే, కనులను చమరింపజేసేది ఈ చిత్రం. లెండినారాలోని బెనెడిక్ట్ సన్యాసినులకు సంబంధించిన ఆగథ రుషిణి చర్చి గర్భ పీఠం మీద ఉంచడానికి చిత్రించబడినది. రుషి ఆగథ అనే ఆమె సిసిలీకి చెంది అమర వీర కన్యకామణి. ఒక రోమను అధికారి సారించిన ప్రేమ క్రీగంటి చూపులను ఆవిడ తిరస్కరించింది. ఆమెను ఎంతగానో హింసించారు. స్తనాలను కత్తిరించారు.